ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 24, జనవరి 2023 16 పేజీలు



2లో...

## కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అడ్డుకుంటున్న కేసిఆర్

తెలంగాణ ప్రజలనే కాదు భద్రాద్రిరాముడిని సైతం మోసం చేసిన సీఎం కేసిఆర్

ప్రసాదం పథకం కింద నిధులు మంజూరు చేసి మాట నిలుపుకున్న కేంద్ర ప్రభుత్వం

రాబోయే రోజుల్లో తెలంగాణలో భాజపా ప్రభుత్వం ఏర్పడుతుంది

కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి బి.ఎల్.వర్మ

# అడుగడుగునా.. అవమానించారు

### చెప్పుడు మాటలు విని సిట్టింగ్ సీటును మార్చారు



ఇల్లెందు, ప్రభాతవార్త :

పార్టీలో అడుగడుగునా తనను అవమానించారని, అభిమానానికి, అహంకార దర్పానికి జరుగుతున్న ఈ సమరంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. నమ్ముకున్న ప్రజల కోసం ఎంతదాకైనా వెళ్తానని స్పష్టం చేశారు. జైళ్లలో పెట్టినా ఈ ఆత్మాభిమాన పోరు ఆగదన్నారు. సోమవారం ఇల్లెందు నియోజకవర్గం స్థాయి పొంగులేటి, కోరం అభిమానుల అత్మీయుల సమ్మేళనం ఖమ్మం జిల్లాలోని ఓ మామిడి తోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన

మాది ఆత్మాభిమానం..
మీది అధికార దర్పం
నమ్ముకున్న ప్రజల కోసం
ఎంతదాకైనా వెళ్తా
జైళ్లలో పెట్టినా ఈ ఆత్మాభిమాన
పోరు ఆగదు
వైఎస్సార్, ఎన్టీఆర్‌లే నాకు ఆదర్శం
ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి
పొంగులేటితోనే తన
ప్రయాణమన్న కోరం

2 లో..



2లో...



## పింఛన్ తీసుకుంటున్న భర్త మరణిస్తే.. జీవిత భాగస్వామికి ఆసరా

### 15 రోజుల్లో ప్రక్రియ పూర్తికి ఆదేశాలు

**తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే భార్యకు పెన్షన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి కొంత ఆసరా కలుగనుంది. 2023, జనవరి నెల నుండి జీవిత భాగస్వామికి ఆసరా పింఛన్ చెల్లింపు వర్తిస్తుందని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నుండి ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.**

ఖమ్మం, ప్రభాతవార్త

ఎంతో మంది వృద్ధులు పనులకు వెళ్లే శక్తి లేక ఇళ్ల వద్దనే కాలక్షేపం చేస్తున్నారు. రామా కృష్ణా అంటూ ఉన్న దాంట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఆదాయ వనరులు లేని నిరుపేద వృద్ధులకు ఆసరా పెన్షన్లు కొంత మేరకు ఉపశమనం కల్పించాయి. రాష్ట్రంలో ఇప్పటికే వేలాది మంది వృద్ధులు వృద్ధాప్య పెన్షన్లు పొందుతున్నారు. ప్రభుత్వం మరికొంత మంది వృద్ధులకు ఆసరా కల్పించాలనే ఉద్దేశ్యంతో 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసి నెలవారీగా చెల్లిస్తుంది. పింఛన్లు కూడా పెంచడంతో



16లో..

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



2లో...

## తొలిరోజు గ్రీవెన్స్ డేకు విశేషమైన స్పందన

ఖమ్మం, జనవరి 23, ప్రభాతవార్త :

ప్రజా ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జిల్లా స్థాయి అధికారులను సోమవారం ఆదేశించారు. ఈ నెల 18న ప్రారంభించుకున్న



16లో..

## పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయి

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

## అడుగడుగునా అవమానించారు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్, ఎన్టీఆర్‌లే తనకు ఆదర్శమన్నారు. 2013లో రాజకీయ రంగ ప్రవేశం చేశామని, ఆ తర్వాత వైఎస్‌ఆర్‌సీపీ నుంచి పోటీ చేసి ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రతీ ఎన్నికల్లో తమ తరుపు వారే గెలిచారన్నారు. రెండున్నర ఏళ్ల తర్వాత అందరి అనుమతితో టీఆర్‌ఎస్‌లో చేరామని తెలిపారు. చేరినప్పటి నుంచి తమ వారికి ఎవరికీ ఏమీ దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యుల్ని బుజ్జగిస్తూ కాలం వెళ్లబుచ్చారని, 2018 ఎన్నికల్లో ఖమ్మం రాజకీయ పరిస్థితుల్లో అదే తీరు జరిగిందని, 2019 ఎన్నికల్లో ఒక పార్టీ అధ్యక్షునిగా ఉన్న తాను, సిట్టింగ్ ఎంపీనైనా అప్పటికప్పుడు టీఆర్‌ఎస్‌లో చేరిన వ్యక్తిని తీసుకొచ్చి ఎంపీ స్థానంలో పోటీకి నిలబెడితే పార్టీ ఆదేశంతో కట్టుబాటుతో ఆయన గెలుపునకు కృషి చేశామని గుర్తు చేశారు. కేటీఆర్‌తో ఉన్న పరిచయాలతో ఏపార్టీకి వెళ్లకుండా వేలాది మంది గుండెల్లో శీనన్న గూడు కట్టుకొని ఉన్న వారు నామినేషన్ వేయమన్నా వేయలేదన్నారు. వాగ్దానాలు నమ్మినా, నన్ను మాత్రం వదిలేశారని తెలిపారు. ఆత్మగౌరవం ఉంటుందని పదవులు లేకున్నా, ప్రజలు ఉండాలని అనే మారుమూల ప్రాంతాలకు వెళ్లి వారి గుండెల్లో స్థానం కల్పించే విధంగా నాలుగేళ్ల కాలం పాటు పనిచేస్తూ వస్తున్నానని తెలిపారు. సీఎం అనేక మార్లు జిల్లాకు వచ్చిన సమయంలో పోడు భూముల సమస్యను ముఖ్యమంత్రి హోదాతో వచ్చి ప్రతి నియోజకవర్గంలో మూడురోజులు ఉండి పరిష్కరిస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. మనిషిని మనిషిలా చూడాలని, చనిపోతే ప్రజలు కనీసం 10,15 ఏళ్లు గుర్తు పెట్టుకునేలా ఉండాలన్నారు. ఎన్టీఆర్ రెండు రూపాయల కిలో బియ్యం పథకం తెచ్చారు. వైఎస్ఆర్ పోడు భూములకు పట్టాలు తీసుకొచ్చారు. వారు ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నారంటే అది నాయకుడి లక్షణం అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌కు వెలితే పాస్‌పోర్టు కావాలి, కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాను పర్యటిస్తే అనేక ఆంక్షలు పెడుతున్నారని అలాంటి పరిస్థితి నెలకొందని విమర్శించారు. తనను జైల్లో పెట్టినా భయపడనని, ప్రజల అండ ఉంటే చాలన్నారు. ఎన్ని అవమానాలు, ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా, మా ప్రయాణ నిర్ణయం ఇంకా తెలియదని, అయినా మా వెంట వచ్చారంటే ఒక్క మాట వస్తున్నారంటే నాపై మీకున్న నమ్మకం అలాంటిదని అన్నారు. మీ వెంట ఉండి మీకు అండగా ఉంటానని ఇంకా రెండు మూడు నెలల పాటు ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని, అప్పటి వరకు భరించాలని తెలిపారు. పొద్దుపోయాక ఏ గూటి పక్షులు ఆ గూటికే చేరుతాయన్న చందాన, భయపడి ఈ సభకు రాలేని అభిమానులు తర్వాతైనా తమ వద్దకే వస్తారని తెలిపారు. కాగా మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య మాట్లాడుతూ తన ప్రయాణం పొంగులేటి శ్రీనివాసరెడ్డితోనే ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇల్లెందు పట్టణం, ఇల్లెందు మండలం, టేకులపల్లి, గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అడ్డుకుంటున్న కేసిఆర్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ అడ్డుకుంటున్నాడని, కొన్ని పథకాలకు కేంద్ర ప్రభుత్వం పేరు చెప్పకుండా తన ఫోటోలు పెట్టుకుంటూ ప్రచారం చేసుకుంటున్నాడని భారతదేశ ఈశాన్య ప్రాంత అభివృద్ధి సహాకార శాఖ సహాయ, కేంద్రపౌరసరఫరాల శాఖ మంత్రి బి.ఎల్.వర్మ ఆరోపించారు. సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బి.ఎల్.వర్మ దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు వచ్చిన బి.ఎల్.వర్మకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో మేళతాళాలు, మంగళవాయిద్యాలు వేదమంత్రాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని ధ్వజస్థంబాన్ని దర్శించుకున్న బి.ఎల్.వర్మ అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయాలైన శ్రీభద్రమహర్షి,శ్రీఆంజనేయ,శ్రీలక్ష్మీతాయారమ్మ వారి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో కేంద్ర మంత్రి బి.ఎల్.వర్మను శాలువాతో ఘనంగా సత్కరించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమోంటోను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. దర్శనం అనంతరం భద్రాచలంలోని శ్రీవెంకటేశ్వర రెసిడెన్సిలో భారతీయ జనతా పార్టీ భద్రాచలం నియోజకవర్గంలోని లోక్‌సభవాస్ యోజన శక్తి కేంద్ర ఇంచార్జ్ సమావేశానికి హాజరయ్యారు. భద్రాచలం నియోజకవర్గ పాలక్ యాప సీతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మట్లాడుతూ .. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ తన గారడి మాటలతో రాష్ట్ర ప్రజలనే కాదు భద్రాద్రి రాముడిని సైతం మోసం చేశాడని, భద్రాచలం అభివృద్ధికి కేటాయిస్తానన్న రూ.100 కోట్ల హామీ గాలికి వదిలేశాడని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుండి అమలు అవుతున్న అభివృద్ధి పథకాలను అడ్డుకుంటున్నాడని, కొన్ని ప్రధానమైన కేంద్రం ప్రభుత్వం నుండి అమలు అవుతున్న పథకాలకు కేసిఆర్ ఫోటోలు పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ నిధులు మాత్రమే ఖర్చు చేసి అమలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నాడని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిరుపేదలకు ఇండ్లు కటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం పథకం కింద అమలు చేస్తున్నట్లు చెప్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి మోదీ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి ప్రసాద పథకం కింద ఇస్తానన్న రూ.100 కోట్లలో రూ.50కోట్లు విడుదల చేసి తన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో బిజేపీ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని జోష్యం చెప్పారు. బిజేపీ కార్యకర్తలందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు బూత్ అధ్యక్షులతో వరుస సమావేశాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీని పటిష్టం చేయాలన్నారు. అనంతరం గోదావరి వరద బాధిత ప్రాంతాలలో పర్యటించారు. భద్రాచలం పట్టణంలోని గోదావరి కరకట్ట సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కరకట్ట సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆ ప్రాంత సమస్యలపై కాలనీ వాసులు కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ గోలకోటి త్రినాధరావు, జిల్లా ఇంచార్జ్ రాకేష్‌రెడ్డి, ములుగు జిల్లా ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు యెర్రం రాజుబెహరా, సీతారాంనాయక్, శ్రీనివాస్‌కుమార్, జిల్లా కార్యదర్శులు నాగబాబు, జాడి లక్ష్మి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్‌కుమార్, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ క్రాంతికుమార్, మరికాల ఎంపీటీసీ లక్ష్మీశేఖర్, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, శేఖర్, కన్నయ్య, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎకనామిక్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న చీఫ్‌విప్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ఆరోగ్యవంతమైన దేశ ఆర్థిక వ్యవస్థపై పిఆర్‌ఎస్ శాసన పరిశోధన సంస్థ దేశవ్యాప్తంగా శాసన సభ్యుల కోసం చేపట్టిన ఎకనామిక్ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. దేశ, రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య వ్యవహారాలపై దేశంలోని అన్ని రాష్ట్రాల శాసన సభ్యుల కోసం పిఆర్‌ఎస్ అనే పరిశోధన సంస్థ, డిల్లీలోని కాన్సిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా అనే సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సెమినార్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. ఏడవ విడుతలో జరిగిన మొదటి రోజు సమావేశంలో బడ్జెటల్‌పై అవగాహన, భారత ఆర్థిక స్థితి, భారతీయ రాష్ట్రాల్లో ఆరోగ్యంపై వెచిస్తున్న నిధులు, ఆయా రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఆరోగ్య పతకాలు, రాయితీలపై రాష్ట్ర ప్రభుత్వాలు వెచిస్తున్న బడ్జెట్, దేశంలోని రాష్ట్రాల్లో ఆర్థిక దోరణులు, కేంద్రప్రయోజిత పథకాలు అలాగే భారతదేశంలోని ఆయా రాష్ట్రాల్లో స్థానిక సంస్థల పనితీరు వాటి ఆర్థిక సంస్థల నుండి స్పీకర్స్ పాల్గొని ఆయా అంశాలపై సుధీర్ఘమైన చర్చను శాసన సభ్యుల ముందు ఉంచారని చీఫ్‌విప్ ఈ సందర్భంగా మీడియాకు



వివరించారు. బడ్జెట్ అవలోకనం, ఆర్థికన వనరుల సద్వినియోగం, ఆర్థిక రంగంపై వేచ్చించాల్సిన నిధులు, స్థానిక సంస్థల పనితీరు వాటికి కేటాయించాల్సిన విత్త నిధులు తదితర అంశాలను వక్తలు అద్భుతంగా వివరించారు. చీఫ్‌విప్ అన్నారు. దేశ శాసన వ్యవస్థ పురోగతిపై పరిశోధనలు జరుపుతున్న పిఆర్‌ఎస్ సంస్థ చాలా అర్థవంతమైన విధానాలతో ముందుకు వెళ్తుందని మరిన్ని సమకాలీన అంశాలపై చర్చలు నిర్వహించాలని చీఫ్‌విప్ అన్నారు.

# ఆసరా

(మొదటి పేజీ తరువాయి..)

అర్హులంతా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడంతో కొంత మేరకు ఆసరా కలుగుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే భార్యకు పెన్షన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి కొంత ఆసరా కలు గనుంది. 2023, జనవరి నెల నుండి జీవిత భాగస్వామికి ఆసరా ఫించన్ చెల్లింపు వర్తిస్తుం దని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌లు, జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ నుండి ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేవలం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే జీవిత భాగస్వామికి మాత్రమే ఈ వెసులుబాటు కల్పించారు. వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే వివరాలు 15 రోజుల్లోనే పోర్టల్‌లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాల్సి ఉంటుంది. జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు కావాలంటే మృతి చెందిన కుటుంబ యజమాని మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ధరఖాస్తు ఫారాలకు జత చేసి కార్యదర్శికి అందజేయాలి. మున్సిపాలిటీల్లో అయితే బిల్ కలెక్టర్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం సదరు ధరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్‌ల ఆమోదానికి పంపుతారు. ఈ ప్రక్రియను 15 రోజుల్లో పూర్తిగావించాలని ఈ ఏడాది జనవరి నుండి పూర్థి స్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ది అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా గతంలో రూ. 75 ఉన్న పెన్షన్ తరువాత రూ. 200లకు పెంచారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రూ. 2016 వృద్ధాప్య పెన్షన్ చెల్లిస్తుంది. వితంతువులకు నెలకు రూ. 2016, వికలాంగులకు రూ. 3016 చెల్లిస్తున్న సంగతి తెలిసిందే. వీరితో పాటు చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు కూడా ఆసరా పథకం కింద ఫించన్లను తీసుకుంటున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఫించన్లను కూడా పెంచుతూ వస్తుంది. కేవలం వృద్ధాప్య పెన్షన్ పొందుతూ మృతి చెందిన కుటుంబ యజమాని జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వెంటనే ఆసరా పెన్షన్ జీవిత భాగస్వామికి కలగనుంది. గతంలో వితంతు పెన్షన్ పొందాలంటే జాప్యం జరిగేది. ప్రభుత్వం మంజూరు చేసినప్పుడే తీసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం జాప్యం లేకుండా భర్త మృతి చెందిన పక్షం రోజుల్లోనే ప్రక్రియను పూర్తి చేసి ఆసరా పొందే అవకాశం ఉంటుంది.

## తొలిరోజు గ్రీవెన్స్ డేకు విశేషమైన స్పందన

(మొదటి పేజీ తరువాయి..)

సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌డేలో పలు సమస్యలను సంబంధించి ఆర్జీదారులు సమర్పించిన ధరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాకల అధికారులకు తగు చర్యలకై ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అదికారులు పరిశీలించి తగు చర్య తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తొలిసారిగా సమీకృత కార్యాలయాల భవనంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు విశేషమైన స్పందన లభించింది. అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిని శిరీష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.



## జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

**భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

జాతీయ స్థాయి సైన్స్ ఫేయిర్‌కు ఎంపికైన విద్యార్థులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సోమవారం అభినందించారు. ఈనెల నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేయిర్‌లో భూపాలపల్లి జిల్లాకు చెందిన శశిధర్, యశ్వంత్, శివయాదవ్, సోనిక్రిష్ణలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా సోమవారం నలుగురు విద్యార్థులను అభినందించి రానున్న రోజులలో మరిన్ని నూతన ప్రాజెక్టులను తయారు చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ రజిత, గైడ్ టీచర్ రఘునాథ్, ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ కమలాకర్‌రావు, అంకమ్మరావు, రాజేంద్రప్రసాద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద దంపతులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

## గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టి ఐక్యవేదిక వినతి



కార్పొరేషన్, ప్రభాతవార్త:

ఖమ్మం పట్టణంలో గత ఏడాది డిసెంబర్ చివరి వారంలో ఒక అపార్టుమెంట్‌లో న్యాయవాద దంపతులపై విచక్షణా రహితంగా దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ డేలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి. మైనార్టిల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి.,కృష్ణారావు తన ప్రతినిధి వర్గంతో కలిసి కలెక్టర్‌కు కలిసి వినతి పత్రం అందచేశారు, ఈ కేసు విషయంలో మొదటి నుంచి తాత్సారం చేస్తున్న పోలీసు అధికారులను, కావాలనే కేసు నీరుకారుస్తూ, జాప్యం చేస్తున్న కొంత మంది పోలీసు ఉన్నతాధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులపై దాడిచేసిన బానుప్రసాద్ వారి కుటుంబాన్ని శిక్షించటంతోపాటు ఆ అపార్టుమెంట్ నుంచి ఖాళీ చేయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే న్యాయవాదుల కుటుంబానికి బహిరంగంగా బానుప్రసాద్ క్షమాపణ చెప్పాలని విన్నవించారు. నూతన కలెక్టర్ కార్యాలయం వద్ద పాత కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న విధంగానే ధర్నా చౌక్ ఏర్పాటు చేయాలని కోరారు. అంతే కాకుండా వివిధ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజల కోసం పాత బస్టాండ్ , కొత్త బస్టాండ్‌ల నుంచి రూ.10 టికెట్‌తో బస్సులు నడపాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయానికి ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్‌కార్డుల కోసం ఎక్కువ మంది వస్తుంటారని వారి అంతా కూడా నిరుపేద వర్గానికి చెందిన వారు కనుకు వారికి రూ.10 టికెట్ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే నూతన కలెక్టర్ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు. పువ్వాడ ఉదయ్‌నగర్‌లోని 192 సర్వే నెంబర్‌లోని రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. అనంతరం ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు మాట్లాడుతూ తాము విన్నవించిన అన్ని అంశాలను కలెక్టర్ సానుకూలంగా విన్నారని , సానుభూతితో తాము విన్నవించిన అంశాల పట్ల న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఈయన వెంట వేదిక కన్వీనర్ గుంతేటి వీరభద్రం,నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్, నకిరికంటి సంజీవరావు, బద్రు నాయక్, లిక్కి క ృష్ణారావు, సతీష్‌నాయక్, ఉపేంద్రనాయక్, రమ్య, మైనార్టీ నాయకులు అబ్దుల్‌రహమన్ తదితరులు ఉన్నారు.

# జీవితంలో ఉన్నత స్థానాలను అధిగమించాలంటే విద్య ద్వారానే సాధ్యం

కామేపల్లి, ప్రభాతవార్త:

విద్యతోనే జీవితంలో ఉన్నత స్థానాలని అధిగమించవచ్చునని ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వట్టికొండ శ్రీనివాసరావు అన్నారు. ఉన్నత ఆశయాలు నేర్పరచుకొని ఉన్నతంగా జీవించాలని పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం ఊటవాగు ప్రాంతంలో నివసిస్తున్న 25కుటుంబాల గొత్తి కోయల పిల్లలకు అవసరమైన నోటు పుస్తకాలు, పెన్నులు, ఆట వస్తువులు, బ్లాంకెట్స్‌ను టీఎస్



యుటీఎఫ్ కామేపల్లి గ్రేస్ సర్వీసెస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. కేవలం విద్య ద్వారానే జీవితంలో ఉన్నతంగ స్థిరపడటానికి, భవిష్యత్తును బంగారుమయం చేసుకోవడానికి, దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు అన్నారు. దాతలు కుందూరు వెంకటరెడ్డి, గ్రేస్ ఫౌండేషన్‌లను అభినందించారు. గ్రేస్ సర్వీసెస్ సొసైటీ తరుపున దీవెల కోటేశ్వరరావు, జక్కుల వెంకటేణశ్వర్లు, కుమారస్వామి, సీఆర్పీలు సూరిబాబు, రమేష్, బాలాజీ, సక్రం తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు సేవించి రైతు ఆత్మహత్య

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

పురుగుల మందు సేవించి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుమలాయపాలెం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బచ్చోడు తండాకు చెందిన ధరావత్ రవి (35) తనకు ఉన్న 2ఎకరాల వ్యవసాయ భూమిలో మిర్చి, పత్తి పంటలను వేశాడు. కాగ సాగుచేసిన మిర్చి పంటకు తెగులు రావడంతోదిగుబడి సరిగా రాక



పంట పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఏలా తీర్చాలని దిగులు చెంది మనస్తాపంతో ఆదివారం రాత్రి పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రైతు మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. భార్య బుల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## డ్రైవర్ రవిని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర సతీమణి



సత్తుపల్లి,జనవరి 23, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వద్ద గతంలో కార్ డ్రైవర్‌గా పనిచేసినటువంటి రవి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సతీమణి మహాలక్ష్మీ ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావులు రవిని సోమవారం పరామర్శిఁచి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.

## ఎంపిపిచే టీమోస సెంటర్ ప్రారంభం



తల్లాడ, జనవరి 23, ప్రభాతవార్త

తల్లాడలోని ఆర్టిసి కాంప్లెక్స్‌లో టీమోస సెంటర్‌ను ఎంపిపి దొడ్డా శ్రీను సోమవారం ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించిన అనంతరం అభిరుచులకు తగ్గట్లు హోటల్లో వ్యాపారాలు ఉండాలని నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా వ్యాపారి ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి. ఉపేందర్, లక్ష్మణ్, గోనా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వోల్వోను ఢీకొట్టిన వోల్వో

### -వోల్వో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

టేకులపల్లి, ప్రభాతవార్త:





కోయగూడెం ఉపరితల గనిలో ఓబీ పనుల నిర్వహణలో ముందున్న వోల్వోను వెనుక నుండి వోల్వో ఢీ కొట్టడంతో వోల్వోలో ఉన్న డ్రైవర్‌కు కాలు విరిగి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. తోమ్మిదోమైలు గ్రామానికి చెందిన బానోత్ శంకర్ కోయగూడెం ఓసిలోని ఓబి పనులలో వోల్వో వాహన డ్రైవర్‌గా పనిచేస్తుండగా విపరితమైన పోగ మంచు వలన ముందు ఉన్న వాహన కనిపించకపోవడంతో ఢీ కొట్టాడు. దీంతో వోల్వో వాహనం ముందు భాగం నుజ్జు నుజ్జు కాగ డ్రైవర్ శంకర్‌కు కాలు విరిగి తీవ్ర గాయాలపాలైయ్యాడు. వెంటనే వైద్యశాలకు తరలించారు.

**కెవోసి ఎస్‌విఈసి ఓబి ప్రమాదంలో గాయపడ్డ శంకర్‌కు మెరుగైన వైద్యం అందించాలి..**

కెవోసి ఎస్‌విఈసి ఓబిలో వోల్వో డ్రైవర్‌గా పనిచేస్తున్న బానోత్ శంకర్ మెరుగైన వైద్యం అందించాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ప్రసాద్ సోమవారం డిమాండ్ చేశారు. శంకర్ ఆరోగ్యం కోలుకునే వరకు మస్టర్‌తో కూడిన వేతనం చెల్లించాలన్నారు. సింగరేణి సేఫ్టీ రూల్స్‌ను పాటించడంలో నిర్లక్ష్యంగా ఎస్‌విఈసి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## గుర్తు తెలియని వాహన ఢీకొని యువకుడు మృతి



టేకులపల్లి, ప్రభాతవార్త:

గుర్తు తెలియని వాహన ఢీ కొని యువకుడు మృతి చెందిన సఘటన అదివారం రాత్రి సులానగర్ గ్రామ సమీపాన ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిలో జరిగింది. టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ కథనం ప్రకారం ఇల్లందు నుండి కొత్తగూడెం వైపు ద్విచక్రవాహనపై బుడిద గడ్డకు చెందిన చిర కుమార్(28) వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు.

## పురుగు మందు తాగి వ్యక్తి మృతి

టేకులపల్లి,ప్రభాతవార్త:

పురుగు మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మద్రాస్‌తండా గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మద్రాస్ తండా పంచా యతీకి చెందిన బదావత్ హచ్చు (42) తన కొడుకు నరేష్ మైనర్ అమ్మాయిని ప్రేమించి ఎక్కడికో తీసుకుని వెళ్లారని, అట్టి సంఘట నపై టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందన్నారు. తన కొడుకు చేసిన పనికి మనస్థా పం చెందిన హచ్చు ఇంట్లో ఉన్న పురుగు మందు తాగాడు.


**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, C.C.C., AT : HYDERABAD**
**S.O.P. No. 98 OF 2021**

**Between:**
**Rekha Boggarapu,** D/o. Boggarapu Sitharamaiah, Aged about 30 yrs, Occ; Business, R/o 2-91/93/B, Sitharamaiah college of Nursing, Muthaiah Nagar, Suraram Colony, Qutubullapur, Medchal-Malkajgiri Distrcit, Hyderabad-500055. ...PETITIONER

**AND**

**1) N. Usha Rani,** W/o Late Krishna Murthy, A/a.70 Yrs, Occ: Household, R/o. Pullur (V), Dornakal (M), Mahabubabad District, Telangana. **2) S. Uma Devi,** W/o S. Nagaiah, A/a. 66 Yrs, Occ: House wife, R/o Nehuru Nagar, D.No: 4-22, Khammam, Telangana. **3) B. Prabhakar,** S/o Sitaramaiah, A/a.63 Yrs, Occ: Farmer, R/o. Panditapuram (V), H/o Komminapally, Khammam, Telangana. **4) B. Venkat Rao,** S/o Sitaramaiah, A/a. 60 Yrs, Occ: Farmer, R/o. Panditapuram (V), H/o Komminapally, Khammam, Telangana. **5) K. Radhamma,** D/o Sitaramaiah, A/a. 58 Yrs, Occ: Household, R/o. Panditapuram Village, H/o. Komminapally, Khammam, Telangana. **6) A. Mangamma,** W/o Nageswar Rao, A/a. 55 Yrs, Occ: House wife, R/o. Aswapuram (V), Kamipally (M), Khammam District, Telangana. **7) B. Rukimini,** W/o Sitaramaiah, A/a. 89 Yrs, Occ: House wife, R/o 217A, Banjara Hills, Hyderabad. **8) Union Bank of India,** MLA's Colony Branch, Banjarahills Branch, Hyderabad. **9) Union Bank of India,** Khammam Bus Stand Branch, Khammam. **10) State Bank of India,** Jusileepura Branch, Khammam. **11) State Bank of India,** Adarshnagar Branch, Hyderabad. **12) Indian Overseas Bank,** Kalyan Nagar Branch, Hyderabad. **13) All CONCERNED.**
...RESPONDENTS

Whereas the Petitioner above named field the case against the Respondents seeking Succession Certificate, and the same was posted to **24/02/2023**. The "Respondent No. 2 and 6 viz., S. Uma Devi and A. Mangamma" is therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

**( BY ORDER OF THE HON'BLE COURT )**
Sd/- **N. PRABHAT,**
**K. RAVI KANTH,** Advocates & Associates
O/o. Flat No. 203, D. No 1-424 to 426, Sai Plaza, Mettuguda, Sec'bad-17. **M. No. 8125125199**
**COUNSEL FOR THE PETITIONER**




# అధిక భారం పడుతున్న ఎసిడి చార్జీలు రద్దు చేయాలి

## -విద్యుత్ ఏఈకి వినతిపత్రం

భద్రాచలం ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అధిక భారం మోపుతున్న ఏసీడి చార్జీలను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు ధరాన నిర్వహించి ఏఈకు వినతిపత్రం అందించారు. సంబంధిత సమస్యలను పై అదికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషజ చేస్తానని ఏఈ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ పట్టన కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ గత సంవత్సరం అధికలోడు పేరుతో రూ.వేల్లు వసూలు చేసిందని మళ్లీ ఇప్పుడు అడిషనల్ కన్స్యూమర్ డెవలప్మెంట్ చార్జెస్ పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపడం సరైనది



కాదని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు విద్యుత్ నియంత్రణ మండలి ఇస్తున్న మితిమీరిన స్వేచ్ఛ ఫలితంగా విద్యుత్ వినియోగదారులపై భారాలు అధికమవుతున్నాయని, విద్యుత్ ప్రైవేటీకరణ చేసే కుట్రలో భాగంగానే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. విద్యుత్ మీటర్లు ఇచ్చేటప్పుడే బ్యాంకులో, మీసేవలో రూ.వేల్లు చలానాలు వసూలు చేస్తూ మళ్ళీ ఇప్పుడు కన్స్యూమర్ దగ్గర అడిషనల్‌గా వసూలు చేయడం దారుమని అన్నారు. వినియోగదారులకు వాడుక బిల్లు కంటే ఏసీడీ బిల్లు మూడు రెట్లు అదనంగా వస్తుందని, ఇదీ ఏ పద్ధతుల్లో వసూలు చేస్తున్నారో కూడా వినియోగదారులకు సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇంటి యజమానులకు, అద్దెదారులకు మధ్య ఘర్షణలకు ఏసీడి చార్జీలు కారణం అవుతున్నాయని అన్నారు. తక్షణమే విద్యుత్ వినియోగదారులపై ఏసీబీ పేరుతో వేస్తున్న అదనపు భారాలను రుద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ.నర్సా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు ఎం.నాగరాజు, డి.సీతాలక్ష్మి, యు.జ్యోతి, సిహెచ్.మాధవరావు, ఎస్‌డి. ఫిరోజ్, ఎస్.రామకృష్ణ, కోరాడ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాస్, భూపేంద్ర, డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు సతీష్, ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, బిజెఎల్‌పి దాసు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఐటీసీలో ఉపాధి కల్పించాలి

సారపాక, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పేపర్ ప్రముఖ కర్మాగారంలో స్థానిక యువతకు దుప్పటి సురేష్ సారపాక గ్రామంలో గల నిరుద్యోగ ఉపాధి కల్పించాలని ఐటిసి కర్మాగార యాజమాన్యాన్ని యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుప్పటి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఐటిసి దత్తత గ్రామాల్లో ఉన్న డిగ్రీ, ఐటిఐ పూర్తి చేసిన నిరుద్యోగులకు ఐటిసి కర్మాగారంలో ఉపాధి కల్పించడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. యాజమాన్యం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఐటిసి పరిశ్రమ సమీప ప్రాంతాలైన దత్తత గ్రామాల్లో యువత చదువుకుని ఉద్యోగాలు రాక చెడు మార్గాల వైపు అడుగులు వేస్తున్నారని, ఆర్థికంగా ఆయా కుటుంబాలు ఎంతో నష్టపోతున్నాయని వాపోయారు. ప్రముఖ పరిశ్రమ పేపర్ కర్మాగారం నుండి వస్తున్న వాయు, జల కాలుష్యాలను తాము అనుభవిస్తున్నామని, మా పిల్లలకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి ఐటిసిలో పనిచేయడానికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న యాజమాన్యం స్థానికులను పట్టించుకోవడం మరిచిపోయారని ఆయన విమర్శించారు. ఎంతో అభివృద్ధి చెంది ముందుకెళ్తున్న ఐటిసి కర్మాగారంలో గతంలో చెప్పినటువంటి హామీల మేరకే దత్తత గ్రామాల్లో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు, గ్రామాభివృద్ధికి ఐటిసి తోడ్పాటును అందించే విధంగా యాజమాన్యం అడుగులు వేయాలని, లేనిచో రానున్న రోజుల్లో సుమారు 500 మంది నిరుద్యోగులతో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగాలు కల్పించాలని కోరినప్పుడల్లా ఐటిసిలో పనిచేస్తున్న కొందరు కాంట్రాక్టర్లు నోరు మూపిస్తున్నారని పరోక్షంగా విమర్శించారు. స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాఇన యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ వైఖరికి నిరసనగా హాస్టల్ వర్కర్ల భిక్షాటన

భద్రాచలం ప్రభాతవార్త:

బకాయి వేతనాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ జనవరి మూడో తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న గిరిజన హాస్టల్ ఔట్సోర్సింగ్ కార్మికులు సోమవారం భద్రాచలం పట్టణంలో భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ.. గిరిజన కార్మికులకు రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా ఎట్టి చాకిరీ చేయించుకుంటుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికులు పస్తులతో ఉంటుంటే ముఖ్యమంత్రి, మంత్రులకు పట్టదా అని ప్రశ్నించారు. ఇప్పటికే అనేకసార్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, అధికారులకు కార్మికులు తమ గోడును వెల్లబోసుకున్నారని అయినప్పటికీ వారి నుండి ఎటువంటి స్పందన లేని కారణంగానే జనవరి 3 నుంచి సమ్మెకు దిగాల్సి వచ్చిందని సిఐటియు పేర్కొన్నది. గిరిజన కార్మికులు చేస్తున్న ఆకలి పోరాటానికి భద్రాచలం పట్టణ ప్రజలు అండగా ఉండాలని వారి పోరాటానికి ఆర్థిక సహాయాన్ని అందించి, మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన కార్మికులు పస్తులు ఉంటుంటే జిల్లాలోని గిరిజన ప్రజాప్రతినిధులు, మంత్రులు నోరు మెదపకపోవడం వారి అసమర్థత తెలియపరుస్తుందని సిఐటియు విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించి సమ్మెను పరిష్కారం చేయాలని లేదంటే ప్రజలు ప్రజాసంఘాల సహకారంతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు భద్రాచలం పట్టణ నాయకులు నకరికంటి నాగరాజు, జి.లక్ష్మీకాంత్, హాస్టల్ వర్కర్ల యూనియన్ నాయకులు లక్ష్మీ, శ్రీనురాములు, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించిన గోదావరి వరదబాధితులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గం పరిధిలోని ఇల్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, గోదావరి ముంపు బాధితులకు సురక్షిత ప్రాంతంలో శాశ్వత గృహ నిర్మాణాలను చేపట్టాలని కోరుతూ ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో కేంద్ర సహాయ మంత్రి బిఎల్.వర్మకి వినతిపత్రం అందజేయమైనది. 2022 జూలై 17న ముఖ్యమంత్రి భద్రాచలం వచ్చి గోదావరి ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం తీసుకోవాలని కోరారు. ఆదివాసీలకు, దళితులకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి హామీని కూడా నెరవేర్చాలని కోరారు. 160 రోజులుగా బూర్గంపహాడ్ మండలంలోని మణుగూరు సారపాక అడ్డరోడ్డులో నిరసన దీక్ష చేపడుతున్న పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం తక్షణమే భూమి కేటాయించాలని ఈ వినతిపత్రం కోరారు. ఆదివాసీలపై ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చేస్తున్న దాడులను వెంటనే అరికట్టాలని కూడా కోరారు. కేంద్ర సహాయ మంత్రిగా ఆదివాసీ దళిత ఇతర పేదల ఇళ్ల స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిందిగా కోరారు. అనంతరం మంత్రి బిఎల్.వర్మ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మణుగూరు భద్రాచలం సబ్ డివిజన్ నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు సున్నం భూలక్ష్మి, బండ్ల మునెమ్మ, ముత్యాల సత్య నారాయణ, కొమరం భద్రమ్మ, పొడిమి రాధ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యచికిత్సలు పొందిన పలువురికి బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు అన్నెసత్యనారాయణ చేతులమీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ .. పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సిఫార్సు మేరకు మండల పరిధిలోని లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన గొంది పార్వతికి రూ.51వేలు, కాటాయిగూడెంకు చెందిన వర్సా భీమయ్యకు రూ.50వేల నిధులు మంజూరు అవ్వగా అట్టి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనారోగ్యానికి గురై వైద్యచికిత్సలు పొందిన ప్రజలకు సీఎం సహాయనిధిఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తునికి కామేశ్వరరావు, సోడెతిరుపతిరావు, మడకం రామారావు, తెల్లం భీమరాజు, దామర్ల శ్రీనివాసరావు, మడకం భూపతి, నూపా సీతయ్య, కల్లూరివీరభద్రం, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం

భద్రాచలంఐటిడిఏ, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజనుల కుటుంబాలకు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐటీడీఏ పరిపాల అధికారి భీమ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారులో ప్రాజెక్టు అధికారి, సహాయ ప్రాజెక్టు అధికారి అధికారిక పనులపై వెళ్లినందున డిడి ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవితో కలిసి, వివిధ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కారం చేసి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి



చేయాలని అన్నారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధమైన సమస్యలు, చేపల సొసైటీ, ఇసుక సొసైటీలకు సంబంధించిన దరఖాస్తులు, స్వయం ఉపాధి పథకం ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి బ్యాంకు రుణాల కొరకు, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పు కోవడానికి రుణాల కొరకు, వ్యవసాయం, ట్రైకార్ ద్వారా కరెంటు, బోరు, బావులు మంజూరు కొరకు, స్వశక్తి ద్వారా శిక్షణ పొంది ప్రభుత్వ, ప్రైవేటు రంగములలో ఉపాధి కొరకు, అలాగే కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్‌లా రుణాల కొరకు, వైద్య చికిత్సల నిమిత్తం ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులు సమర్పించుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులను ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ.సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, విద్యుత్ శాఖ అధికారి మునీర్ పాషా, ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయ, జేడీఎం హరికృష్ణ, హెచ్ఈఓ దుర్గయ్య, ఐటిడిఏలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది రాందాస్, ఆగభూషణం, వరలక్ష్మి, వెంకటేశ్వర్లు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ సిబ్బందికి వేతనాలు మంజూరు చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 23, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉన్న వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఇంచార్జి అధికారి సన్యాసయ్యకు సిఐటియు, వసతి గృహ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ షెడ్యూల కులాల వసతి గృహాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సెప్టెంబర్ నెల నుండి వేతనాలు రావడం లేదన్నారు. వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వెంటనే వేతనాలు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తప్పెట్ల వీరన్న, పసుల గట్టయ్య, బండి వసంత, శ్రీలత, ఉష, స్వరూప, సుగుణ, సత్తెమ్మ, నాగరాజు, ఉపేందర్, పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**- ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి**



మహబూబాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త: కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యంలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యామిషన్ కార్యాలయం ముందు ఈ నెల 30న చేపట్టే నిరసన కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షహానా, ప్రభావతి, సరిత, కవిత, పద్మ, ఉపేంద్ర, నాగేంద్ర కుమారి, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సుభాష్‌చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



మహబూబాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త: సమాజంలో విద్యార్థులు భారత స్వాతంత్ర్య సమరయోధులు నేతాజి సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అమనగల్ గ్రామ ప్రభుత్వోన్నత పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. కవిత, తండ సదానందం, జనార్ధన్, రమేష్, బాలాజి, యుగంధర్, శ్రీనివాస్, అరుణ, హైమా, ఎస్‌కె. షమీం, రామాచారి, ఎస్‌కె. ఉస్మాన్ అలీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించాలి

మరిపెడ, జనవరి 23, ప్రభాతవార్త: అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు కంటి వెలుగు కార్యక్రమంపై ఇంటింటా ప్రచారం నిర్వహించాలని సిడిపివో శిరీష అన్నారు. సోమవారం



మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ వార్డులో కొనసాగుతున్న ఇంటింటా ప్రచారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సం॥లు నిండిన వారందరూ తప్పనిసరిగా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులు ఉమ, రజిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోగినేని హిమబిందు, అంగన్వాడీ టీచర్ ఉమారాణి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సమగ్ర వ్యవసాయ చట్టం అమలు చేయాలి



కురవి, జనవరి 23, ప్రభాతవార్త: అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కార్మికులకు సమగ్ర వ్యవసాయ చట్టం అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు ఆందోళన నిర్వహించి తహశీల్దారు ఇమ్మాన్యుయల్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వీరి బతుకు దుర్భరంగా ఉంది. దేశంలో ఏటా రైతాంగం ఆరు లక్షల మంది వ్యవసాయ కార్మికులుగా మారుతున్నారు. తక్షణమే వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లకంటి సూర్యం, భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమపూజలు



గార్ల, జనవరి23 ప్రభాతవార్త: ఆర్యవైశ కులదేవత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి ఆర్యవైశసంఘం ఆద్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కులదైవం శ్రీకన్యకా పరమేశరీ అమ్మవారి ఆత్మార్పణ ధినోత్సవాన్ని పురష్కరించుకొని సోమవారం ఆర్యవైశ సంఘం ఆద్వర్యంలో స్థానిక వర్తక సంఘ భవన్‌లో అమ్మవారి ఫోటోను ఏర్పాటు చేసి పూలమాలలతో వైభవంగా అలంకరించారు. ఈసందర్బంగా అధికసంఖ్యలో మహిళలు పాల్గొని దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేసి సామూహిక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టి అమ్మవారి కృపకు ప్రాప్తులైనారు. ఈకార్యక్రమంలో ౧ అత్తులూరి సత్యనారాయణ, పుల్లఖండం కనకశేఖరం, కొదుమూరి రాకేష్, పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం వేణుగోపాల్, మీనేశ్వరావు, రవి, వేమిశెట్టి శ్రీనివాస్, పుల్లఖండం శ్రీనివాసాగుప్తా, పబ్బిశెట్టి రంగారావు, కళ్యాణ్ పాల్గొన్నారు.




## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



ఎర్రుపాలెం, జనవరి 23, ప్రభాతవార్త : సుబాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను బనిగండ్లపాడులోని నేతాజీ సెంటర్‌లో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఎర్రుపాలెం ఎస్సై, బనిగండ్లపాడు ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్‌లు సోమవారం పూలమాల వేసి దేశ భక్తిని చాటారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. 20 నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఎస్‌ఆర్‌ఆర్‌ఎంజీహెచ్ స్కూల్ హెచ్‌ఎం, వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్, బనిగండ్లపాడు పోస్ట్ మాస్టర్, గ్రామ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, ఎంపీటీసీ అన్నపూర్ణ, సొసైటీ అధ్యక్షులు అక్కిరెడ్డి, గ్రామ తెరాస అధ్యక్షులు నీలం రవి, గ్రామ కాంగ్రెష్ అధ్యక్షులు యన్నం పిచ్చిరెడ్డి, పెద్దమళ్ళ నాగేశ్వరరావు, విద్యార్దిని విద్యార్థులు గ్రామంలోని యువత పాల్గొన్నారు.

## ఈ నెల 25న క్విజ్, ముగ్గుల పోటీలు

కల్లూరు, జనవరి 23, ప్రభాతివార్త



కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాల పరిధిలోని తహశీల్దార్ల ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారుల సమక్షంలో విద్యార్థులకు ముగ్గులు, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేయనున్నటుల ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. డివిజన్ పరిధిలో నూతన ఓటర్లు 18 సంవత్సరాలు నిండిన వారు 7 వేల మంది ఉన్నారని, ఇంకనూ 18 సంవత్సరాలు నిండిన వారికి అవకాశం ఉందని పేర్కొన్నారు. తహశీల్దార్‌ల ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు, అవగాహన సదస్సులు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రత్యేకంగా ఓటుపై చైతన్యవంతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు సమాజంలో మార్పును తెస్తుందని, సమాజంలో యువత చైతన్యవంతులు కావాలని ఆర్డిఓ కోరారు.

## కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు



కామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీని సోమ వారం లెక్కించారు. ఖమ్మం పరిశీలకురాలు ఆర్. సమత పర్యవేక్షణలో ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య, అర్చక సిబ్బంది సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. నెల రోజులకు గాను రూ. 29,373భక్తుల నుండి ఆలయానికి ఆదాయం రావడం జరిగింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ బి. వరప్రసాద్, అర్చకులు పుల్లయ్యశర్మ, తోటకూరి సత్యనారాయణ, పగిడిపల్లి ప్రభాకర్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# బిక్కుమళ్ల కుటుంబానికి ప్రభుత్వ విప్ రేగా పరామర్శ

*ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :*
ములకలపల్లి మండల కేంద్రంలో బిక్కుమళ్ల సుధాకర్ తండ్రి బిక్కుమళ్ల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం ఆయన దశదిన కర్మలకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరై సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పించి



కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. తొలుత ఊకంటి ప్రభాకర్‌రావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీపీ మట్ల నాగమణి, శెనగపాటి అంజి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఆదివాసీల్లో చైతన్యం తీసుకొస్తాం

*పాల్వంచ, జనవరి 23 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి ఆదివాసీల్లో చైతన్యం తీసుకొస్తామని ఆదివాసీ సమాజ్ పార్టీ అధ్యక్షుడు ముక్తి భాస్కర్‌రావు అన్నారు. సోమవారంకొత్రాలోని ఆదివాసీ సమాజ్ పార్టీ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. జల్, జమీన్, జంగిల్ ఆదివాసులకేనంటూ వచ్చిన అటవీ హక్కులు నేడు అమలు జరగడం లేదంటూ ఆరోపించారు. గిరిజనుల యొక్క పోడు భూములపై రోజురోజుకు ఆదివాసీలు అధికారాన్ని కోల్పోతున్నారని, కేసీఆర్ సర్కార్ అటవీ అహక్కుల చట్టాన్ని అమలు జరగకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఆదివాసీ సమస్యల పరిష్కారాలు దృష్టిలో ఉంచుకొని గిరిజన, మేధావులు, నాయకులు, ఉద్యోగులు ఏకతాటిపై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ సమాజ్ పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి గనిబోయిన చింపిరయ్య, కల్తీ సత్యనారాయణ, సాంస్కృతిక కార్యదర్శి సుధారాణి, గొంది వెంకట రమణ; మెట్ల పాపయ్య, బుగ్గ రామనాథం, ఈసం రవీంద్రబాబు, కారం రాములు పాల్గొన్నారు.

## జగన్నాథపురం కాంప్లెక్స్‌లో క్రీడాపోటీలు

*ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :*




గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని జగన్నాథపురం కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల విద్యార్థులకు సోమవారం క్రీడాపోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సున్నం నాగమణి సర్పంచ్ గడ్డం భవానీతో కలిసి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక ధేహధారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సీతాయిగూడెం సర్పంచ్ కారం సుధీర్, రామచంద్రాపురం సర్పంచ్ సుధాకర్, కాంప్లెక్స్ హెచ్ఎం జి.భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంచలనాత్మక కథకాలకు 'వార్త' పెట్టింది పేరు

**-వార్త దినపత్రిక ఆవిష్కరణలో ఎంపీడీవో**

*ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :*



సంచనల నాత్మక కథకాలకు పెట్టింది పేరు 'వార్త' దినపత్రిక అని, ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా జర్నలిస్టులు ఉన్నారని ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు అన్నారు. నిత్యం ప్రజాసేవలో ఉంటూ ఎన్నో విశ్లేషాత్మకమైన కథనాలు, తెలియని వార్తా కథనాలు ప్రచురిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందుతుందని వార్త దినపత్రిక, యాజమాన్యం, జర్నలిస్టులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎల్.వీరభద్రం, ఎంపీవో లక్ష్మయ్య, సీనియర్ జరల్నిస్టు ముదిగొండ శ్రీను, వార్త విలేకరి మడివి రాంబాబు, ప్రజాజ్యోతి రిపోర్టర్ షేక్ బషీర్‌లు పాల్గొన్నారు.

## గుట్టగూడెం ఆలయ అభివృద్ధికి రూ.20వేలు వితరణ

**-ఊకంటి గృహప్రవేశానికి వచ్చిన మాజీ ఎంపీ పొంగులేటి**

*ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని మాధారం గ్రామంలో టీబీజీకేఎస్ మణుగూరు బ్రాంచి ఉపాధ్యక్షుడు ఊకంటి ప్రభాకర్‌రావు నూతనంగా నిర్మించుకున్న గృహంలో గృహప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన గుట్టగూడెం గ్రామంలో కొలువైన దేవాలయ అభివృద్ధికి రూ.20వేలు వితరణగా అందజేశారు. మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఊకంటి గోపాలరావు, జారె ఆదినారాయణ, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు నాగళ్ల వెంకటేశ్వరరావు, ఎంపీపీ మట్ల నాగమణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల ముఖ్యనాయకులు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల నుంచి పారిపోయిన విద్యార్థిని

*పాల్వంచ, జనవరి 23 - ప్రభాతవార్త:*
తనకు చదువుకోవడం ఇష్టం లేదని.. ఎవరూ ఆందోళన చెందవద్దని ఓ విద్యార్థిని లెటర్ రాసి వెళ్లిపోయిన సంఘటన సోమవారం జరిగింది. పాల్వంచలోని ఇందిరాకాలనీ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కరకగూడెం గ్రామానికి చెందిన శ్రీవిద్య అనే విద్యార్థిని తెల్లవారుజామున హాస్టల్ వెనుక గోడదూకి వెళ్లిపోయింది. తనకు చదువుపై ఇష్టం లేదని లెటర్ రాసి వెళ్లిపోయింది. ఈ విషయంపై హాస్టల్ వార్డెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వాసవీ కన్యకాపరమేవ్వరి ఆత్మార్పణ దినోత్సవం

*జూలూరుపాడు, జనవరి 23 - ప్రభాతవార్త:*
ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల దీపాలతో హారతులు, పండ్లు ఫలహారాలు నైవేద్యంగా సమర్పించారు. ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని పాడి పంటలతో తలతూగాలని అమ్మవారిని వేడుకునర్నారు. అనంతరం తీర్థప్రసాదాలు వినియోగించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తొండెపు నాగమణి, మహిళా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తండెపు సరిత, కురిమెళ్ల సంధ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.



## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా బాలికా వారోత్సవాలు

*ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :*
మండలకేంద్రంలోని ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాలికల జాతీయ వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జ్యోతి ముఖ్యఅతిధిగా హాజరై బాలికలు నేటి సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, వారికి ఉన్న చట్టాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. బాల్యవిహాలు చేసుకోవద్దని వాటి వల్ల జరిగే అనర్ధాలను వివరించారు. ఆడపిల్లను బతికిద్దాం...చదవనిద్దాం...రక్షిద్దాం..అనే నినాదాలతో ములకలపల్లి మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా డ్రాపవుట్‌గా ఉన్న కొందరు పిల్లలను కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చేర్పించారు. ఈ వారోత్సవ కార్యక్రమంలో సైకాలజిస్ట్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ వీరభద్రం, కేజీబీవీ ప్రిన్సిపాల్ సక్కుబాయి, ఉపాధ్యాయినులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీలు శ్రీలత, సత్యలక్ష్మి, నాగరాణి, బీబీనాంచారి, రమాదేవి, విద్యార్ధినులు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 23 - ప్రభాతవార్త:*
ప్రభుత్వంచే గుర్తింపు పొందిన, పేరు ప్రఖ్యాతలు కలిగిన ప్రైవేట్ పాఠశాలల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆసక్తి కలిగిన పాఠశాలల నుంచి ప్రతిపాదనలు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనసూర్య కోరారు. రెసిడెన్షియల్ క్యాటగిరికి రూ.42 వేలు అంతకంటే తక్కువ, నాన్ రెసిడెన్షియల్ కేటగిరికి రూ.28 వేలు అంతకంటే తక్కువ లోబడి, మంచి మౌలిక వసతులు, గడిచిన 5 సంవత్సరాల్లో 7వ తరగతి నుంచి 10వ తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత, అందులో 50 శాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలని, ఈ ప్రతిపాదనలను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో 31వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు సమర్పించాలని కోరారు. మరింత సమాచారం కోసం 8106746383 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ఏబీఎన్ రాజు మృతికి పలువురి సంతాపం

*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*
సీనియర్ జర్నలిస్టు ఏబీఎన్ రాజు గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు సీనియర్ నాయకులు సంతాపం తెలిపారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీడీపీ జిల్లానాయకుడు కనుకుంట్ల కుమార్‌లు ఏబీఎన్ రాజు మృతికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## డైరెక్టరేట్‌కు ఎస్సీ కార్పోరేషన్ ఈడీ సరెండర్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 23 - ప్రభాతవార్త:*
విధుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ముత్యాన్ని డైరెక్టరేట్‌కు సరెండర్ చేసినట్లు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. సరెండర్ చేసిన ముత్యం స్థానంలో పూర్తి అదనపు బాధ్యతలు మైనార్టీ సంక్షేమశాఖ అధికారి సంజీవరావుకు బాద్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ట్రాక్టర్ ట్రాలీని గుంజుకెళ్లిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**- దళితబందులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*
దళితబంధు పథకం అమలులో జరిగిన లబ్దిదారుల ఎంపికలో అనేక అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటిపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని, అదే విధంగా ఇటీవల లక్ష్మీదేవిపల్లి మండలంలో లబ్దిదారుల ట్రాక్టర్ ట్రాలీ బలవంతంగా గుంజుకెళ్లిన అధికార పార్టీ నాయకులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ అనుదీప్‌కు వినతి పత్రం అందించారు. నియోజకవర్గంలో దళితబందు పథకం ప్రజా ప్రతినిదులకు కమిషన్‌ల కోసమే ఉపయోగపడుతుందని, అధికార పార్టీ నాయకులు అమాయక ప్రజల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో జరిగిన ఘటన మాత్రమే వెలుగులోకి వచ్చిందని, ఇంకా బయటకు రాని సంఘటనలు చాలా ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు అమలు జరిగిన లబ్దిదారులకు సంబంధించిన వివరాలు సేకరించి విచారణ జరిపిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని అన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపించాలని, తద్వారా ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న పెద్ద తలల హస్తం కూడా బయటపడుతుందని అన్నారు. ఈ అవినీతి భాగోతంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నింధితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, మహిళా కన్వీనర్ కోలా మల్లికా, కేతిని కుమారి, బీమిశెటిన టవిజయ, ఏడెల్లి మార్తమ్మ, కొడాలి వెంకటరమణ పాల్గొన్నారు.

# బీజేపీలో పలువురు నాయకుల చేరిక

*పాల్వంచ, జనవరి 23 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణంలోని జయమ్మకాలనీకి చెందిన పలువురు స్థానికులు బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ నియోజకవర్గ అధికారి ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు సమక్షంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సుమారు రెండు వంతల పథకాలతో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు దగ్గరైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో కూడా ప్రజల తరపున ముందుండి కొట్లాడే పార్టీ బీజేపీనే అని, ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు. బీజేపీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దండగల బుజ్జమ్మ, పల్లపు కోటమ్మ, శ్రీను, బత్తుల ప్రసాద్, వల్లపు సైదులు, నాగరాజు, బత్తుల నాగరాజు, ఆదినారాయణ, మల్లెల శ్రావణి, బత్తుల లక్ష్మీ, మీరాబీ, బత్తుల కళావతి, ప్రమీల, శిరీష, కృష్ణ, న్సమ్మ, సందీప్, జగన్, కందుల దుర్గ, ఉపేంద్ర, నాగేంద్ర, బత్తుల నర్సింహారావు, నాగేంద్ర, నవీన్ తదితరులు పారీలో చేరారు. వారికి కండువాలు కప్పి



సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, ప్రశాంత్, సాగంటి వెంకటేష్, కంబాల సురేందర్‌లు పాల్గొన్నారు.

# విలేఖరి ఏబీఎన్ రాజు మృతికి సంతాపం

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎడవల్లి, ప్రముఖులు**

**- సంతాపం తెలిపిన జర్నలిస్టు సంఘాలు**



*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*
సీనియర్ జర్నలిస్టు కాళ్లరి రాజకుమార్ అలియాస్ ఏబీఎన్ రాజు మృతికి పలువురు సంతాపం తెలిపారు. సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరి మృతి చెందడంతో ఆయన స్వగృహం అయిన జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామంలో ఏబీఎన్ రాజు మృతదేహాన్ని సందర్శించి పలువురు నివాళులర్పించారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, బీఆర్ఎస్ నాయకులు, ఎంపీ రజాక్, చావా శ్రీనివాసరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ ఉన్నారు.

**- ఎడవల్లి సంతాపం...**

కొత్తగూడెం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్టు ఏబీఎన్ ఛానల్ రిపోర్టర్ రాజు గుండెపోటుతో మృతి చెందడంతో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ నివాళులర్పించారు. గుండెపుడిలోని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నూకల రంగారావు, ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, చారీ, శనగ లక్ష్మణ్, రాంనాయక్‌లు ఉన్నారు.

**- నివాళులర్పించిన సాబీర్‌పాషా...**

ఏబీఎన్ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు ఏబీఎన్ రాజు ఆకస్మిక మృతికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. గుండెపుడిలోని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ నాయకులు చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, చాంద్‌పాషా, ఎల్లంకి మధు, దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, వీరస్వామిలు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

**- పలువురు ప్రముఖుల సంతాపం**

సీనియర్ జర్నలిస్టు ఏబీఎన్ రాజు మృతికి పట్టణ ప్రముఖులు పలువురు సంతాపం తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు నాయక్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, త్రీటౌన్ సీఐ అబ్బయ్య, వన్‌టౌన్ సీఐ సత్యనారాయణలు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**- జర్నలిస్టు సంఘాల సంతాపం...**

సీనియర్ జర్నలిస్టు ఏబీఎన్ రాజు మృతికి జర్నలిస్టు సంఘాలు సంతాపం తెలిపారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులు సంతాపం తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్, యూనియన్ నాయకులు అక్కడికి చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ నాయకులు ఇమంది ఉదయ్‌కుమార్, దుద్దుకూరి రామారావు, కనుకు వెంకటేశ్వర్లు, ఏర్పుల సుధాకర్‌రావు, జానీ, దశరథ్ రజ్వా, నక్క సాంసన్‌రాజ్, భాష్యం నాని, కోలా కుమార్‌లు ఉన్నారు.






# బీఎంఎస్‌లో భారీగా చేరికలు

*కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:*




సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ బీఎంఎస్ భవన్‌లో కార్పోరేట్ ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఏరియా, కార్పోరేట్ స్థాయి సమావేశంలో బీఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ్ నాయక్ పాల్గొన్నారు. సెంట్రల్ వర్క్‌షాప్, కిస్టారం ఓసీ, జేవీఆర్‌వోసీ, ఆర్‌సీహెచ్‌పీ, పీవీకే5 నుంచి 35 మంది పర్మినెంట్ ఉద్యోగులు, కార్పోరేట్ ఎస్అండ్‌పీసీ నుంచి 40 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు బీఎంఎస్‌లో చేరారు. వారికి మాధవ్‌నాయక్ కండువాలు కప్పి యూనియన్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, ప్రభాకర్‌రావు, సంగం చందర్, నరేంద్రబాబు, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, నాగేశ్వరరావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పాస్‌పుస్తకాలు రద్దుచేయాలి

**కలెక్టర్‌కు ప్రజావాణిలో ఆదివాసీ జేఏసీ వినతి**

*ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :*



ములకలపల్లి తహశీల్దార్ సిబ్బందితో కలిసి పోడుగాని ప్రభుత్వ భూమిని పోడు అయినట్లు తప్పుడు నెంబర్లు సృష్టించి 1954 నుంచి వారసత్వ భూమి అని తప్పుడు పట్టాలు పొందారని, కానీ వారు చూపే నెంబర్లు ధరణి వెబ్‌సైట్‌లో చూపించే నెంబర్లు వేరుగా ఉన్నాయని, ఆ భూమి 1/70 చట్టం పరిధిలో ఉందని, ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులు పట్టాలు పొందే హక్కు ఏ చట్టంలో లేదని తక్షణమే వారికి ఇచ్చిన పట్టాదారు పాస్‌పుస్తకాలను సెక్షన్-8 ప్రకారం వెంటనే రద్దుచేయాలని సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో అనుదీప్‌కు రాష్ట్ర ఆదివాసీ జేఏసీ నాయకులు ఊకే ముక్తేశ్వరరావు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ములకలపల్లి మండలం పూసుగూడెంలో 241 సర్వేలో ప్రభుత్వ భూమిలో 1940 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ భూమిగా నమోదు అయి ఉందని, దీనికి వారు తప్పుడు పద్ధతిలో వ్యవహరించడం వల్ల ఇలా జరిగిందని ఆ వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బాడిశ భిక్షం దొర, సోయం సత్యనారాయణ, సోయం చిన్నారి, ఆర్ఎం.ప్రశాంత్, కాకా పృధ్వీ, సోయం కృష్ణకుమార్, శెట్టిపల్లి రజనిబాబు, ఊకే పెద్దమ్మాయి, కోంద్రు పద్మ, కుంజా రవి, శ్రీరాములు, ఊకే బుల్లిబాబు, పదం నాగరాజు తదితరులు ఉన్నారు.

# కేంత్రిమంత్రికి స్వాగతం పలికిన పొనిశెట్టి

*పాల్వంచ, జనవరి 23 - ప్రభాతవార్త:*



కేంద్ర మంత్రివర్యులు ఈశాన్యప్రాంత అభివృద్ధి, సహకార శాఖ సహాయ మంత్రి బీఎల్ వర్మని బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆయన ఆయనకు బీజేపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు.

# విత్తన సాగులో అన్నీ లొసుగులే!

## ఒప్పంద పత్రాలు లేకుండానే సేద్యం

## ఏజెన్సీలో నకిలీ విత్తనాల జోరు!

## ఆర్గనైజర్ల వలలో అన్నదాతలు

కరకగూడెం,ప్రభాతవార్త: మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో కొనసాగుతున్న విత్తనోత్పత్తి (ఆడ,మగ) వరిసాగులో నకిలీ విత్తనాల దందా కొనసాగుతోంది. ధాన్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తామని పలు అనుమతుల్లేని కంపెనీ విత్తనాలను రైతులకు మాయ మాటలు చెప్పి అంటగడుతున్నారు.. ఒక్కో గ్రామంలో కొంతమంది ఆర్గనైజర్లుగా కొనసాగుతూ. రైతులను నమ్మించేందుకు కృషి చేస్తున్నారు.. శాస్త్రీయ పరంగా విత్తనోత్పత్తి వరిసాగులో కనీస నిబంధనలు పాటించని కంపెనీ విత్తనాలను ఇక్కడ రైతులకు అంట గట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక ఆర్గనైజర్లకు కనీస విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలకు సంబంధించిన అనుమతుల్లేకుండా విత్తన దంధాను నిర్వహిస్తున్నారు. ఎక్కువ ధర చెల్లిస్తామని రైతులకు మాయమాటలు చెబుతూ ఇష్టారీతిలో పలు కంపెనీలు కరకగూడెం మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు అంటగడుతున్నారు. రెండేళ్ల క్రిందట పలు కంపెనీ విత్తనాలు సగం దిగుబడికూడా రాకపోవడంతో రైతులు నిలదీయడంతో డబ్బు చెల్లిస్తామని చెప్పి తర్వాత చేతులెత్తిన సంఘటనలు నెలకొన్నాయి.

**అనుమతుల్లేకుండా విక్రయాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో యాసంగిలో రైతులు వరి పంటనే ఎక్కువగా సాగుచేస్తుంటారు. ఇందులో కొంత మంది రైతులు విత్తనోత్పత్తి (ఆడ,మగ) సాగును నిర్వహిస్తున్నారు. ఒక కిలో ధాన్యం రూ.100 నుంచి రూ 120 చొప్పున అసలైన అనుమతి ఉన్న సంస్థ రైతులకు చెల్లిస్తుంది. నకిలీవి ఒక్క కిలో ధాన్యం రూ.70 నుంచి రూ.75వరకు చెల్లిస్తుంది. ఆర్గనైజర్ల లాభాల కోసం గ్రామాల్లోని అమాయక రైతులను ఆకర్షించేందుకు అనమతుల్లేని కంపెనీ విత్తనాలు అంటగడుతున్నారు. ఆర్గనైజర్లు ఇచ్చిన ఎరువులు, పురుగుమందులను మాత్రమే పిచికారి చేయాలని ఆదేశిస్తారు. వీటన్నింటిని రైతులకు వీరే విక్రయిస్తున్నారు.



**వరిసాగు ఎక్కడెక్కడంటే..**

మండలంలోని మోతె, అనంతారం, శ్రీరంగాపురం, చొప్పాల, కొత్తూరు, తుమ్మలగూడెం తధితర గ్రామాల్లో విత్తనోత్పత్తి వరి (ఆడ,మగ)సాగు ఎక్కువగా జరుగుతోంది. ప్రస్తుత రబీ సీజన్లో ఆయా కంపెనీల ఆర్గనైజర్లు గ్రామాల్లో రైతులను బురిడీ కొట్టించేందుకు తిరుగుతూ పలువురు రైతుల ద్వారా ఇప్పటికే విత్తనాలు కొనుగోలు చేయించి వరి నాట్లు వేయించారు.

**కొనుగోలులో మోసం**

విత్తనోత్పత్తి వరి ధాన్యాన్ని కొనుగోలు సమయంలో క్వింటాకు పది కిలోలు తరుగు కింద కట్ చేస్తుంటారని పలువురు రైతులు వాపోతున్నారు. క్వింటాకు పది కేజీలు కట్ చేస్తుండంతో ఎక్కువ మొత్తంలో ఆర్థికంగా నష్టపోతున్నట్లు చెబుతున్నారు..

**రైతులు అగ్రిమెంటు చేసుకోవాలి**

**వ్యవసాయ అధికారి చటర్జీ కరకగూడెం**



విత్తనోత్పత్తి కోసం వరి సాగు చేయిస్తున్న కంపెనీలతో రైతులు పంటకు ముందే అగ్రిమెంటు చేసుకోవాలి లేదంటే రైతులు నష్టపోతారు. పంట దిగుబడిలో తేడాలొచ్చినా, ఇతర సమస్యలు ఎదురైనా అగ్రిమెంటు ఉంటేనే రైతులకు న్యాయం జరుగుతుంది. విత్తనోత్పత్తి వరిసాగుపై ఆసక్తి ఉన్న రైతులు అనుమతులు పొందిన మంచి కంపెనీని ఎంచుకోవాలి. ఆర్గనైజర్లు అనుమతి లేకుండా విత్తనాలు ఎరువులు, పురుగుమందులు విక్రయించకూడదు. అలాంటివారిపై చర్యలు తీసుకుంటాం.

## బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల పరిశీలన

కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:



భారత ఎన్నికల సంఘం జిల్లాకు పంపిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను యూజర్ యాక్సెప్టెన్సీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ తెలిపారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలోని ఈవీఎం గోదాంలో భద్రపర్చిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు తీరును పరిశీలన చేసేందుకు ఈసీఐఎల్ కంపెనీ ఇంజనీర్ రాజశేషు జిల్లాకు వచ్చినట్లు చెప్పారు. జిల్లాకు వచ్చిన 1976 పరికరాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిశిత పరిశీలన చేస్తున్నామని, ఏదేని మరమ్మతులకు కానీ వినియోగానికి పనికిరానట్లైతే ఆ పరికరాలను తిరిగి ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎంఏ రాజు, సిబ్బంది నవీన్, సీపీఎం నుంచి భూక్యా రమేష్, బీఆర్ఎస్ నుంచి అన్వర్, టీడీపీ నుంచి బొల్లోజు మోహనాచారి, బీఎస్పీ నుంచి కామేష్, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్ పాల్గొన్నారు.

## మద్దిశెట్టి సామేలుకు అస్వస్థత

చంద్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:



ఛలో వరంగల్ సభకు బీఎస్ఎస్ఎం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు బయల్దేరుతున్న క్రమంలో గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం సత్తుపల్లిలోని కస్తూరి రాం మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని జిల్లా అద్యక్షుడు పలగాని శ్రీనివాసరావు తెలిపారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వాసం

కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:



ఆదివాసీ గిరిజన రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన టీడీపీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో ఆయన ఇచ్చిన పిలుపు మేరకు టీడీపీ పార్టీకి ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు రామకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, కంభంపాటి రాంమోహన్‌రావు ఆధ్వర్యంలో కనకుంట్ల కుమార్, కాపా కృష్ణమోహన్ సమక్షంలో హైదరాబాద్ ఎన్‌టీఆర్ భవన్‌లో ఆయన పార్టీ కండువాను కప్పుకున్నారు. వాసం రామకృష్ణ దొర టీడీపీలో చేరడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివాసీ వర్గాల్లో టీడీపీ పార్టీ బలోపేతం అవుతుందని నాయకులు చెప్తున్నారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రామకృష్ణ చెప్పారు.

## సాధీక్‌పాషాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం టౌన్, జనవరి 23 - ప్రభాతవార్త: వివాహం చేసుకుంటానని చెప్పి గత ఐదు సంవత్సరాలుగా సహజీవనం చేసి ఇప్పుడు వేరే స్త్రీని వివాహం చేసుకొని తనను మోసం చేసిన సీడబ్ల్యూసీ సభ్యుడు ఎండీ సాధిక్‌పాషాపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు భోగా లక్ష్మీ కోరారు. సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించింది. లక్ష్మీ భర్త సురేష్ మృతి చెందాడు. అయితే గత ఏడు సంవత్సరాల నుంచి సాధిక్‌పాషాతో పరిచయం ఏర్పడిందని, మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, ఐదు సంవత్సరాలుగా సహజీవనం సాగిస్తున్నాడని, నీ భర్త చనిపోయాడు... నీకు తోడు లేదు.. నాకు ఎవరు... పిల్లను ఇవ్వరు... ఇద్దరం కలిసి జీవిద్దాం అంటూ చెప్పాడు. కానీ ఇప్పుడు తనను కాదని మరో మహిళను వివాహం చేసుకున్నాడని, తనకు న్యాయం చేయాలని కోరారు.

## రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దాడులపై మానవహారం

కొత్తగూడెం టౌన్, జనవరి 23 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో భావ ప్రకటన స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ వాదులు, నాస్తిక వాదులు, హేతువాదులు, టీచర్లపైన జరుగుతున్న సామూహిక దాడులు, మూక దాడులకు వ్యతిరేకంగా మానవహారం నిర్వహించారు. జేఏసీ రాష్ట్ర నాయకులు జీడీ సారయ్య, ప్రముఖ హేతువాద నాస్తిక ఉద్యమకారులు డాక్టర్ భానుప్రసాద్, శాస్త్రీయ అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ చారువాక, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎల్.విశ్వనాథంలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాస్తిక, హేతువాద, అంబేద్కర్ వాదులు, టీచర్లపైన సామూహిక మూక దాడులు ఈ మధ్యకాలంలో ఎక్కువ అయ్యాయని, ఒక వర్గం ప్రజలు కావాలని ఇటువంటి వారిపైన దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ అనుదీప్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు రాసుద్దీన్, మంతెన సంజీవరావు, సుభాని, భరత్, ప్రశాంత్, మంజుల, సాంబ, కంపాటి పృధ్వీ, సురేష్, మంతెన వసంతరావులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ మృతికి సంతాపం

కొత్తగూడెం టౌన్, జనవరి 23 - ప్రభాతవార్త:



ఏబీఎన్ విలేఖరి కాళ్లూరి యతిరాజ్‌కుమార్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఆయన స్వగ్రామం జూలూరుపాడు మండలం గుండెపూడికి వెళ్లి పార్థీవదేహానికి సింగరేణి జీఎం పర్సనల్ ఆనందరావు నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. రాజు మృతి చెందాడనే వార్త విన్న తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, చాలా బాధాకరం అని, ఎప్పుడూ నవ్వుతూ చలాకీగా ఉండే వ్యక్తి మన మధ్య లేదనే నిజాన్ని నమ్మలేకపోతున్నానని, ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని కోరారు.

**– బార్ అసోసియేషన్ నివాళి**

సీనియర్ జర్నలిస్టు యతిరాజ్‌కుమార్ మృతికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్ సంతాపం తెలిపారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, న్యాయవాదులు గాజుల రాంమూర్తి, లక్కినేని, మారపాక రమేష్‌లు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## సామేలును పరామర్శించిన బీఎస్ఎస్ఎం కార్యకర్తలు

చంద్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:



బీఎస్ఎస్ఎం రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు అస్వస్థతకు గురి కావడంతో బీఎస్ఎస్ఎం కార్యకర్తలు ఆయనను పరామర్శించారు. వివిధ మండలాల నుంచి తమ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఆరోగ్యం కుదుట పడే వరకు బయటకు రావొద్దని, అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తికి భగవంతుడు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. చంద్రుగొండ, టేకులపల్లి, కుసుమంచి, పాల్వంచ, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు స్మారకస్థూపం ఆవిష్కరణ

చంద్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజా సంపద దోపిడి అవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శనం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వంకాయలపాటి శ్రీనివాసరావు స్మారక స్థూపాన్ని కాసాని ఐలయ్యతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, తాళ్లూరి వెంకటేశ్వరరావు, కొనకండ్ల వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం మరింత చేరువ చేయాలనేదే లక్ష్యం

### బస్తీ దవఖానను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 23, ప్రభాతవార్త :**
పేదలకు నాణ్యమైన వైద్యంను మరింత చేరువ చేసేందుకే బస్తీలలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పేర్కొన్నారు. ఖమ్మం నగరం 37వ డివిజన్ పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలో రూ. 4.98లక్షలతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తుందని, ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



వైద్యం కోసం పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా బస్తీలలో దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. బస్తీ దవాఖానాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రస్తుతం చిన్న చిన్న అనారోగ్య సమస్యలను కూడా ప్రైవేట్ ఆస్పత్రులలో రూ. వేలు ఖర్చు అవుతుందన్నారు. ఇంతకు ముందు ఏ ప్రభుత్వం కూడా పేదల ఆరోగ్యం కోసం ఆలోచించలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన గుర్తు చేశారు. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా బస్తీలలో దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కార్పోరేషన్ పరిధిలో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కమిషనర్ మల్లీశ్వరి, డీఈ నవ్యజ్యోతి, అధికారులు, నాయకులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి గాయత్రి రవి మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### గాయత్రి జన్మదిన సందర్భంగా క్యారమ్స్ పోటీలు ప్రారంభం
### ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రమేష్‌బాబు

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 23, ప్రభాతవార్త :**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఖమ్మం



ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు ఆకాంక్షించారు. ఈ నెల 24న ఎంపీ గాయత్రి రవి జన్మదిన సందర్భంగా ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల మధ్య క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. అద్వాన్సుగా ఒకరోజు ముందుగా ఎంపీ గాయత్రి రవి జన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా గుద్దేటి రమేష్‌బాబు మాట్లాడుతూ.... కరోనా వంటి విపత్కర పరిస్థితులలో గాయత్రి రవి జర్నలిస్టులకు నిత్యావసర వస్తువులను అందజేశారని, ప్రతి పండుగ, ఇతర శుభకార్యాలకు గాను తన వ్యక్తిగతంగా జర్నలిస్టులకు ఆర్థికంగా సాయపడుతూ వస్తున్నారని తెలిపారు. అటువంటి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండటం సంతోషదాయకమన్నారు. నేడు జరుపుకునే జన్మదిన వేడుక భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉంటూ ఆయురారోగ్య, అష్టఐశ్వర్యాలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, యలమందల జగదీష్, అమరవరపు కోటేశ్వరరావు, టీఎస్ చక్రవర్తి, వనం నాగయ్య, జీవన్‌రెడ్డి, పిన్ని సత్యనారాయణ, పానకాలరావు, రోసిరెడ్డి, జానీభాషా, ఉత్కంఠం శ్రీను, యాదగిరి, అశోక్, పురుషోత్తం, సాయి, ఉపేందర్, రవి, ఈశ్వరి, సంపత్, వెంకటేశ్వర్లు, మధు, నాగేశ్వరరావు, మాల్సూరు, పులి శ్రీనివాస్, వెంకటేష్, గోపి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నా భుజస్కంధాలపై ఉంది

### -సీఎం కేసీఆర్ హామీని త్వరలో అమలు చేస్తాం
### -మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభలో ఇచ్చిన ఇండ్ల స్థలాల కేటాయింపు హామీని అతి త్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నా భుజస్కంధాలపై ఉందని అన్నారు. ఈ నెల 18న జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఇచ్చిన హామీ మేరకు ఖమ్మం జర్నలిస్టుల పక్షాన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషి సల్పినందుకు




గాను సోమవారం టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, సెక్రటరీ చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఖమ్మం నగరంలోని వీడివోస్ కాలనీలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని తూచా తప్పకుండా మరో మంత్రి హరీష్‌రావు సహకారంతో ఇండ్ల స్థలాల కేటాయింపు చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు అనువైన ప్రభుత్వ స్థలం చూడాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు సూచించినట్లు తెలిపారు. ఖమ్మంలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన తర్వాత మిగతా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు మార్గదర్శకాలు ఇస్తానని తెలిపారు. అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న ఇండ్ల స్థలాల కోరిక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో నెరవేరుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, నగర అధ్యక్షులు బి. రాఘవ, కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# 1న ధర్నాను జయప్రదం చేయండి : ఐఎఫ్‌టీయు

**ఖమ్మం కార్పొరేషన్ ,జనవరి 23, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రగతిశీల భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల సాధనకై ఫిబ్రవరి 1న ఖమ్మం ముందు జరుగు దర్నాను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాన కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనె పుల్లయ్య, పేరబోయిన వెంకన్నలు మాట్లాడు తూ.... ముఖ్యమంత్రి ప్రకటించిన డిమాండ్లతో 1వ తేదీన కలెక్టరేట్ ముందు ధర్న నిర్వహించడం జరుగుతుందని, భవన నిర్మాణ కార్మికులు అత్యధిక సంఖ్యలో పల్గొని ధర్నాని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.




# చమురు సంస్థల స్థాపనలో భద్రతే కీలకం

### స్టడీ టూర్‌లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు
### గోవాలోని ప్రఖ్యాత శిక్షణా కేంద్రం సందర్శన

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం**




ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో చమురు సంస్థల స్థాపనలో భద్రత, రక్షణకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని, వీటి విషయంలో ఎక్కడా రాజీపడొద్దని రాజ్యసభ ఎంపీ, పెట్రోలియం, సహజ వాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభిప్రాయపడ్డారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పెట్రోలియం సహజవాయువు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ అధ్యయన యాత్రలో భాగంగా చివరి రోజు కమిటీ సభ్యులు గోవాలో పర్యటించారు. కమిటీ చైర్మన్ రమేష్ బిధూరి నేతృత్వంలో సభ్యుల బృందం గోవాలో ప్రతిష్టాత్మక ఓఎన్‌జీసీ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రఖ్యాత ఐపీఎస్‌హెచ్‌ఈఎం శిక్షణా కేంద్రాన్ని సందర్శించింది. అక్కడ పలు చమురు కంపనీల ప్రతినిధులు, వాటి నిపుణులతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లోని చమురు సంస్థల్లో ఇప్పటికే అమలవుతున్న భద్రత, రక్షణా చర్యలపై సమీక్షించారు. అనంతరం కమిటీ సభ్యులు పలు సూచనలు చేసి వాటి అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అధ్యయన యాత్ర ముగించుకుని ఎంపీ రవిచంద్ర రాత్రికి హైదరాబాద్ నగరం చేరుకున్నారు.

# భక్తుల కోరికలు తీర్చు అమ్మ

### ఆదిపరాశక్తి వాసవి మాత అమ్మవారు : తిలక్

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 23, ప్రభాతవార్త :**
కలియుగంలో అధర్మాన్ని నిర్మూలించుటకు దర్మాన్ని ప్రతిష్టించుటకు దైవావతారులకు ధ్యేయమైందని నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్, ట్రంక్ రోడ్డు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ చైర్మన్ యర్రం బాలగంగాధర్ తిలక్ సోమవరం పేర్కొన్నారు. ఆధర్మ దుస్తత్వంలను రూపుమాపి ఆత్మ త్యాగం చేయటం ఒక అహింసాత్మక విధానంలో చరమస్థితి అన్నారు. స్థానిక ట్రంక్ రోడ్డులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మర్పణ దినాన్ని పురస్కరించుకొని పంచామృత అభిషేకాలు అలంకరణ, కుంకుమార్చనలు, నీరాజన, మంత్రపుష్పం, ప్రసాద వితరణలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిలక్ మాట్లాడుతూ.... దుష్ట నిరంకుశ విధానం అంతరించి శిష్టత్వం వెల్లివిరియడం కోసం అమ్మవారు అగ్నిప్రవేశం చేసి ఆత్మార్పణ గావించారన్నారు. అహింసాయుత త్యాగ మార్గన్ని సత్యాగ్రహ మార్గాన్ని జగన్మాత అనుసరించి దుష్టులకు కనువిప్పు కలిగించిందని తెలిపారు. సదా సర్వదా శ్రీ వాసవి మాతను మనసార పూజించి తరించాలని భక్త కోటిని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నంద నాగేశ్వరరావు, నంద పవన్‌కుమార్, కమిటీ బధ్యులు రేపూరి వెంకటేశ్వరరావు, యర్రం సూర్యనారాయణ, మరి జగన్మోహన్‌రావు, శ్రీరంగం రామ్మూర్తి, రాజా, శ్రీనివాసరావు, బోజడ్ల సత్యనారాయణ, నాగేశ్వరరావు, కళ్యాణి, నాగలక్ష్మీ, సీత తదితరులు పాల్గొన్నారు.






# ఈ నెల 26న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23: ఈ నెల 26న బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని మణుగూరు మండల కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశానికి ఏడు మండలాలల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23:



మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని శివలింగాపురం గ్రామం నందు బాలల సదనంలో అంతర్జాతీయ బాలల వారోత్సవాల సందర్భంగా సోమవారం సీడీపీవో పి.జయలక్ష్మీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ దీప్తిరాణి, అంగన్‌వాడీ టీచర్లు సుమలత, రాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరైన చెక్కులను సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వయంగా వెళ్లి లబ్దిదారులకు అందజేశారు.మల్లెలమడుగులో జె సంధ్యకు 32వేలు,గోసుల వినయ్‌కు 14,500,కాశమల్ల సూర్యంకు 54వేల రూపాయల చెక్కులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సర్పంచ్ కోడి క్రిష్ణవేణి,మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,మల్లెలమడుగు గ్రామశాఖ అధ్యక్షుడు మామిడి శ్రీను,యువజన నాయకులు ఇసంపల్లి పున్నారావు,మందా హుస్సేన్,కాశమల్ల రాధాకృష్ణ,గాడిద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంటలో పూర్తయిన రహదారి నిర్మాణ పనులు

అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.

మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారిపై మొండికుంటలో 27లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మతు పనులు సోమవారం పూర్తయ్యాయి.వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు మొండికుంటలో పెద్దపెద్ద గోతులు ఏర్పడి ద్విచక్ర,భారీ వాహన దారులు నానా అవస్థలు పడుతుండటంతో స్పందించిన ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు యుద్ద ప్రాతిపదికన నిధులు మంజూరు చేశారు.పాతరోడ్డును పూర్తిగా తొలగించి కొత్తరోడ్డు వేశారు.మొండికుంట సర్పంచ్,ఉపసర్పంచ్ మర్రి మల్లారెడ్డి,మేడవరపు సుధీర్,బీఆర్ఎస్ నాయకులు శివారపు డాక్టర్‌బాబు,సోమ అంజిరెడ్డి రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించారు.



## మండల ఎంపీటీసీల వనభోజనాలు

అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.



మండల ఎంపీటీసీలు సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని పాములేరు ప్రాంతంలోని పామాయిల్ తోటలో వనభోజనాలు నిర్వహించారు. ఎంపీటీసీలు వారి కుటుంబసభ్యులతో కలసి ఎంతో ఉత్సాహంగా వనభోజనాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత,నెల్లిపాక ఎంపీటీసీ గాదె జయ,గొందిగూడెం ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

పాల్వంచ, జనవరి 23 - ప్రభాతవార్త:



ఆర్యవైశ్యుల కులదైవం శ్రీవాసవీ మాత ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా నటరాజ్ సెంటర్‌లో అపోలో మెడికల్ దగ్గర నుంచి లలిత పరమేశ్వరి అమ్మవారి గుడివరకు పల్లకిలో అమ్మవారిని పాటలతో కీర్తనలతో అనేకమంది వాసవీ అమ్మవారి సేవాధల్ సభ్యులచే ఊరేగింపుగా తీసుకెళ్లిరు. అక్కడ గుడిలో ఉన్న పంచలోహ వాసవీ మాత అమ్మవారికి అభిషేకాలు చేశారు. ఆర్యవైశ్యుల కులదైవం వాసవీ అమ్మవారు ఆత్మగౌరవానికి ప్రత్యేకగా ఆదిపరాశక్తిగా అవతరించి హోమగుండంను ఏర్పాటు చేసుకొని ఆత్మార్పణం చేసుకొని ఆర్యవైశ్యులకు కూలదైవంగా వాసవీ మాతగా అయిందని అన్నారు. చలువాది ప్రకాష్, దోసపాటి వెంకటేశ్వరరావు, జూలూరి మల్లేష్, తాటికొండ సురేష్, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, ఉమాశంకర్, మహిన, దారా నరసింహారావు, దారం శ్రీనివాసరావు, కొప్పరపు వీరబాబు, దేవీ ప్రసాద్, వంశీ, గర్రె శివ, అపోలో ప్రకాష్, పెండ్యాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద మధుప్రసాద్ ఎస్సై, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ఆటో, మోటార్ సైకిల్‌పై 58 కిలోల గంజాయి సారపాక వైపు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని పంచనామా నిర్వహించి గంజాయి, ఇద్దరు వ్యక్తులు కనగల సుమన్, నిమూడు తండా, టేకులపల్లి మండలం, భూక్యా సిద్దు సంగ్య తండా, టేకులపల్లి మందల్‌లను అదుపులోకి తీసుకున్నారు. భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఇట్టి గంజాయిని ఇంద్ర అనే వ్యక్తి ఒరిస్సా, రాష్ట్రానికి చెందిన కలిమెలా నుండి కొనుగోలు చేసినట్లుగా విచారణలో తేలిందని సీ.ఐ పేర్కొన్నారు. నల్గొండ జిల్లా జల్మలకుంట తండాకు చెందిన లావూరు సంతోష్ అనే వ్యక్తికి అమ్మడానికి తీసుకెళ్తున్నట్లుగా చెప్పినారు. ఇట్టి ఇద్దరు పరారీలో ఉన్నారు.

## వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో పలు సమస్యలు పరిష్కారం

**పలు సమస్యలు తక్షణమే పరిష్కారం**

**అవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**

**తొలి ప్రాధాన్యతతో ఉన్న సైడ్ డ్రైయిన్లకు**


**ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం**

**విద్యుత్ దీపాలు లేని చోట ఏర్పాట్లకు ఆదేశం**

**వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో**

**మంత్రి పువ్వాడ అజయ్**

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 23, ప్రభాతవార్త :



వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో ఖమ్మం నగరంలోని 6వ డివిజన్‌లో రాష్ట్ర రవానా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఉదయాన్నే పర్యటించారు. ప్రజలు హారతులతో డివిజన్‌లోకి స్వాగతం పలికారు. తమ సమస్యలు విన్నవించేందుకు డివిజన్ ప్రజలు మంత్రి పువ్వాడ కొరకు ఎదురుచూసి తమ బాధులు, స్దానిక ఇబ్బందులు చెప్పుకుంటే తీరిపోతాయనే ధీమాగా తమ సమస్యలు చెప్పుకొచ్చారు. ఈసందర్బంగా మంత్రి పువ్వాడ డివిజన్‌లోని ఇంటింటికి నేరుగా వెళ్ళి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అత్యధిక సంఖ్యలో స్దానిక ప్రజలు తమకు రోడ్లు, సైడ్ డ్రైయిన్లు కావాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రోడ్ల పరిస్దితి ఆధ్వానంగా ఉందని, రాత్రి సమయాల్లో ఇంటికి వెళ్ళేందుకు రోడ్డు సరిగా లేకపోవడం కాకుండా వీధి దీపాలు కూడా వెలగట్లేదని, మరికొన్ని చోట్ల అసలు దీపాలే లేవని వివరించారు. స్దానిక చర్చి వద్ద కాల్వ నీరు రోడ్డు పైకి వస్తుందని ప్రజలు ఫిర్యాదు మేరకు తక్షణమే ఇక్కడ కల్వర్టు నిర్మాణంకై ప్రతిపాధనలు చేసి నిర్మించాలని ఆదేశించారు. తక్షణమే వీధి దీపాలు, లైట్లు ఏర్పాటు చేసి దీపాలు లేని చోట దీపాలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ఈ సందర్బంగా విద్యుత్, త్రాగునీరు, పారిశుద్యం గుంతల పూడిక, వృద్దుల పెన్షన్లు, డ్రైయిన్లు తదితర సమస్యల పరిష్కరించలని మంత్రి పువ్వాడ ఆదేశించారు. అర్హులై ఉండి చిన్న చిన్న సమస్యలు ఉండి ఆసరా పెన్షన్ పొందలేని వారికి తగు సూచనలు చేసి వారికి పెన్షన్ వచ్చేలా చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం ఎంతో చిత్తశుద్దితో పేదలకు ఆసరాగా ఉండేందుకు ఆసరా పెన్షన్‌ను ఇస్తుంటే ఆయా ఫలాలను అధికారులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తొలుత డివిజన్‌లో ప్రధాన డ్రైయిన్ల అవసరతను గుర్తించి వాటికి ప్రతిపాధనలు సిద్దం చేయాలని, శిధిలమైన కొన్ని చోట్ల సైడ్ కాల్వల మరమ్మత్తులు చేపట్టాలని అవసరం అయ్యే కోట కొత్త సైడ్ కాల్వలకు ప్రతిపాధనలు సిద్దం చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్ నాగండ్ల కోటి, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ విద్యుత్ డీఈ రమేష్, మున్సిపల్ డీఈలు, ఎఈలు, స్దానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధనబలాన్ని ప్రజాబలంగా చెబుతున్నారు..

- సముచిత స్థానం కల్పించినా పెడదారి - ఎన్నికల సమయంలో నీచ రాజకీయాలు ప్రారంభం
- ఇల్లెందు మున్సిపాలిటీ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు - ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ సంచలన వ్యాఖ్యలు

*ఇల్లెందు, ప్రభాతవార్త :* ధనబలాన్ని చూసి కొందరు ప్రజాబలంగా చెబుతున్నారు. కరోనా సమయంలో కనీసం ప్రజల వద్దకు వచ్చిన వారు లేరు. కొందరికి బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం సముచిత స్థానం కల్పించినా అడ్డదార్లు ఎన్నుకుంటున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ.



ఇల్లెందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మూడేళ్ల పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఆత్మీయ సమేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘాటుగా మాట్లాడారు. ధనబలంతో సొంత ఇంటికి చిచ్చు పెట్టి చీల్చే ప్రయత్నాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ జెండాతో గెలిచిన వారేనని, తాను తప్ప ఇక్కడ అందరూ కారు గుర్తుతో గెలిచి పదవులు అలంకరించారని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని, చూసి ఓర్వలేని వారు అడ్డదార్లు తొక్కుతున్నారని అన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీ దేశంలోనే 18వ స్థానంలో నిలిచిందంటే ఏ మేర అభివృద్ధి చేస్తే అవుతుందని



ప్రశ్నించారు. ఇల్లెందు ఆస్పత్రికి రోగులు రావాలంటేనే భయపడే వారని, అలాంటి ఆస్పత్రికి ఇప్పుడు రోజుకు వందల సంఖ్యలో వచ్చి చికిత్స చేయించుకుంటున్నారని వివరించారు. బస్‌డిపో ఒక కలగా ఉన్నా, ఇప్పుడు అది నెరవేరేందుకు కృషి చేసింది ఎవరో వారు గుర్తించాలని అన్నారు. కొందరు నాయకులు స్థానికంగా ఒడిపోయినా వర్గాలకు అతీతంగా పార్టీ అధిష్ఠానం గుర్తించి జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని ఇచ్చిందన్నారు. సొంత లాభం కోసం సొంత వారిపై నిందలు వేసి వేరే గూటికి చేరేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో కుంపటి పెడుతున్నారని, కార్యకర్తలు ఆలోచించి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌లోకి వివిధ పార్టీల నుంచి వచ్చినా, ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత స్థానం కల్పించారని, ప్రజలు తలచుకుంటే ఏం జరుగుతుందో తెల్చుకోవాలని ఎమ్మెల్యే హరిప్రియ సవాల్ విసిరారు. ఉమ్మడి జిల్లాలో పదికి, పది స్థానాలు బీఆర్ఎస్ గెలిచి తీరుతుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వెంటే అందరం ఉంటామని కొందరి ప్రయత్నాలను ఎవరూ నమ్మొద్దని వివరించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో కూడా ఎవరు పార్టీకి ద్రోహం చేశారో పట్టణ ప్రజలకు తెలుసునని, దానిని గుర్తించిన ప్రజలే గుణపాఠం చెప్పాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొందరి వ్యవహారం చూస్తే కుక్క తోక వంకర అన్న చందం ఇక్కడ స్పష్టం అవుతుందని తెలిపారు. స్వార్థం ఉన్న వ్యక్తులు ఎక్కడ ఉన్నా ఆ తీరు మారదని, ఒక్కసారి అడుగు బయట పెట్టి నడిస్తే భవిష్యత్తు ఏంటో తెలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సమ్మేళనం సందర్భంగా ఎమ్మెల్యేను,



మున్సిపల్ ఛైర్మన్‌లను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లను కూడా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, జిల్లా రైతుబంధు సమన్వయ సభ్యులు పులిగండ్ల మాధవరావు, నాయకులు సిలివేరి సత్యనారాయణ, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, 24 వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



*టేకులపల్లి,ప్రభాతవార్త:* బ్రిటీష్ వారిని ఇంపాల్ వరకు ప్రారద్రోలి భారత జాతీయ జెండాను ఎగురవేసిన మహనీయుడు సుభాష్‌చంద్రబోస్ అని టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోత్ లక్ష్మా అన్నారు. సోమవారం ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం లక్ష్మా మాట్లాడారు. భారత స్వాతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్‌ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ అని స్వాతంత్ర్య ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి చరిత్రలో నిలిపోయిన యోధుడని ఆయన అడుగుజాడల్లో నేటి యువత పయనించాలన్నారు. కార్యక్రమంలో భవిత పాఠశాల ఉధ్యాయుడు రవిందర్, పద్మ, పాఠశాల సిబ్బంది భద్రమ్మ, సుజాత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులు మళ్లించి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది



*ఇల్లెందు, ప్రభాతవార్త :* కేంద్రం పంపిస్తున్న నిధులను దారి మళ్లించి రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని కేంద్ర సహాయమంత్రి బీఎల్ వర్మ విమర్శించారు. నూతన ఓటర్లు, పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో సోమవారం ఇల్లెందులో సమావేశం జరిగింది. ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ లాంటి మంచి పనులు పేదలకు అందకుండా చేస్తుందని, పార్టీ పేరు మార్పినంత మాత్రాన చేసిన శుష్కవాగ్దానాలు ప్రజలు మరిచి పోరని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

మోదీజీ ప్రపంచ నాయకుడుగా గుర్తించ బతున్న రోజుల్లో గుడ్డి ద్వేషంతో విషం కక్కుతున్న కేసీఆర్ తన కుటుంబ పాలన ద్వారా రాష్ట్రాన్ని దివాలా తీయించి అప్పుల పాటు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు నాళ్ల సోమసుందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి గోపీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి జి.రామచందర్‌నాయక్, యువమోర్చా అధ్యక్షుడు మురళీకృష్ణ, నాగస్రవంతి, రజత్‌కోరి, మాధవ్, ఎడ్లవల్లి శ్రీనివాసకుమార్, హాతీరాంలు పాల్గొన్నారు.

## నేడు కరెంట్‌కి అంతరాయం

*ముదిగొండ, జనవరి 23, ప్రభాతవార్త :* మండల పరిధిలోని వల్లభి సబ్ స్టేషన్ నందు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తుల కారణంగా వల్లభి సబ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఎఈ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# కంటి వెలుగులో 804 మందికి పరీక్షలు

*కామేపల్లి, ప్రభాతవార్త :* కామేపల్లి పరిధిలోని ముచ్చర్ల, బర్లగూడెం ఆరోగ్య ఉపకేంద్రాలలో సోమవారం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో 804మందికి కంటి పరీక్షలు చేయడం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన, హెచ్ఈవో బానోత్ దూప్‌సింగ్ తెలిపారు. వారిలో 183మందికి రీడింగ్ గ్లాసులు అందజేశామన్నారు. మరో 128మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు ఆర్డర్ కూడా చేయడం



జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చేయించుకొని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న మందులను, కంటి అద్దాలను వినియోగించుకోవాలని కోరారు. అన్ని ఇంద్రియాల్లో నయనం ప్రధానమైనవన్నారు. కంటి పరీక్షలు చేయించుకొని అంధత్వం భారీ నుంచి ప్రజలు రక్షణ పొందాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంధత్వాన్ని తరిమేద్దాం..అందరికీ వెలుగులు అందిద్దామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# అనుమతులు లేకుండా భూదాన గుట్ట మట్టి తవ్వకాలు

- ప్రజావాణిలో కలెక్టర్‌కు విన్నవించుకున్న వార్డు ప్రజలు

*మహబూబాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:* ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది వ్యక్తులు అక్రమంగా భూదాన గుట్ట మట్టిని త్రవ్వకాలు జరుపుతూ విక్రయాలు జరుపుతున్నారని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్‌కు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రాంతానికి చెందిన ప్రజలు షేక్ ఖాదర్ బాబా, గద్దపాటి సంతోష్, కృష్ణయ్య, వెంకన్న, ఎల్లయ్య, తదితరులు విన్నవించుకున్నారు.



## ఘనంగా బాలిక దినోత్సవ వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త):* అశ్వారావుపేట మండల వ్యాప్తంగా బాలిక దినోత్సవ వేడుకలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని జమ్మిగూడెం సెక్టార్ కేసప్పగూడెం అంగన్‌వాడీ కేంద్రంలలో నిర్వహించిన కార్యక్రమాల్లో బాలికల విద్య, విద్య యొక్క ప్రాముఖ్యత, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, బాలికల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో బాలికల హక్కులపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఐసిడిఎస సూపర్‌వైజర్‌లు, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా రంగంలో రాణించి ముందుకు సాగాలి



*కామేపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):* యువత క్రీడా రంగంలో రాణించి ముందుకు సాగాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట్రప్రవీణ్‌కుమార్ నాయక్ పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం నెమలిపురి గ్రామంలో దివంగత మంత్రి రాంరెడ్డి వెంకట్‌రెడ్డి స్మారకార్థం నెమలిపురి యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎన్‌పిఎల్ సీజన్ 1 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ,బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా వారి పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన ఇల్లందు జట్టుకు మొదటి బహుమతి రూ.12,116లతో పాటు విన్నర్ ట్రోఫీని, రన్నర్‌ఫ్‌గా నిలిచిన నెమలిపురి జట్టుకు ద్వితీయ బహుమతి రూ.8,116లు, రన్నర్‌షీల్డ్ అతిథుల చేతుల మీదుగా సోమవారం అందజేశారు.స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి స్మారకార్థంగా పెద్ద టోర్నీని విజయవంతంగా నిర్వహించినందుకు నెమలిపురి యువతకు ,మొదటి బహుమతి దాత దారావత్ సురేష్, రెండవ బహుమతి దాత సర్పంచ్ భూక్యా విజయామోహన్‌లకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాధరెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, సర్పంచ్ భూక్యా విజయామోహన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, మాలోత్ బావుసింగ్, బత్తుల ఉపేందర్, ఆలోత్ మోహన్, లావుడ్యా వినోద్, సపావట్, సురేష్‌లు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం

*కామేపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం యావత్ దేశానికి ఆదర్శనీయమని కా ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. ఆరోగ్య ఉప కేంద్రంలో 3వ,రోజు సోమవారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య తెలంగాణయే ప్రభుత్వ ధ్యేయమన్నారు.ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం కళ్ళ అద్దాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, హెచ్‌ఓ బి, దూప్‌సింగ్, ఏఎన్ఎంలు చంద్రిక, బాలమ్మ,స్నేహ పాల్గొన్నారు.

## పెద్దగొల్లగూడెంలో మహాగణపతి విగ్రహ ప్రతిష్ఠ వేడుక

*దమ్మపేట, జనవరి 23 (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామ శివారులో శ్రీ మహాగణపతి విగ్రహ ప్రతిష్ఠ వేడుక వైభవోపేతంగా జరిగింది. ఉత్తమ రైతు అంకత ఉమామహేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ వ్యవస్థాపకులు అంకత ఉమామహేశ్వరావు మాట్లాడుతూ మా మాతృమూర్తి కోరిక మేరకు ఈ ఆలయాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. ఇదిలా ఉండగా ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న దమ్మపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సెకె నాగార్జున, కెవిలను కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఘనంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ మహోత్సవం



*అశ్వారావుపేట రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త)* శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ సప్తాహ మహోత్సవ వేడుకలు స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో సోమవారం ఘనంగా జరిగాయి. దేవస్థాన కమిటీ అధ్యక్షులు ముత్తా సుమాకర్ ఆధ్వర్యంలో ఆలయంలో అగ్నిగుండ ప్రవేశం, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర కార్యక్రమాలను జరిపారు. అదే విధంగా సాయంత్రం ఆలయంలో వాసవి అమ్మవారికి జ్యోతులు వెలిగించే కార్యక్రమును నిర్వహించడం జరిగింది.

## పోడుహక్కుపత్రాలపై గిరిజనులను మోసం చేస్తున్న ప్రభుత్వం



*అశ్వారావుపేట రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త):* పోడుభూములకు హక్కు పత్రాల విషయంలో ఆదివాసీ గిరిజనులను తెరాస ప్రభుత్వం మోసం చేస్తుందని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పేర్కొన్నారు. మండల పరిధిలోని తిరుమలకుంటలో సోమవారం జరిగిన ఆమె మాట్లాడుతూ తెరాస అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తయినా నేటివరకూ ఒక్కసెంటు భూమికి కూడా హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. తెరాస ప్రభుత్వం హక్కు పత్రాలు ఇస్తామంటూ పోడుసాగుదారుల వద్ద ఇటీవల దరఖాస్తులు తీసుకుందని, గ్రామ సభలు కూడా పెట్టిందని కాని నెలలు గడుస్తున్నా హక్కుపత్రాలు మాత్రం జారీ చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మా రాంబాబు, దుర్గారావు, రాజశేఖర్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ ఇరువురికి గాయాలు

*కామేపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త ):* ఆటోను లారీ ఢీకొట్టడంతో ఇరువురు ఉపాధ్యాయులు గాయపడిన సంఘటన ం మద్రిగూడెం గ్రామ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. .ఇల్లందు నుండి ఖమ్మం వెలుతున్న ఆటోను వెనక నుండి లారీ వేగంగా వచ్చి ఢీకొంది.దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న తాళ్ళగూడెంకు చెందిన ఇరువురు ఉపాధ్యాయులు స్వల్పంగా గాయపడ్డారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానికులు ఖమ్మం వైద్యశాలకు తరలించారు.




## ఘనంగా శ్రీ వాసవీ ఆత్మార్పణ దినోత్సవం



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 23, (ప్రభాతవార్త)* ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామివారి దేవస్థానం నుండి శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వరకు అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు.అనంతరం శ్రీ వాసవీ విఘ్నేశ్వర కళ్యాణ మండపంలో వాసవీ మహిళలచే అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణలో స్థానిక ఆర్యవైశ్యులతో పాటు పరిసర గ్రామాల ఆర్యవైశ్యులుపాల్గొన్నారు. =

## కేంద్ర బిజెపి మతతత్వ పరిపాలనపై సిపిఎం ఖండన



*దమ్మపేట, జనవరి 23 (ప్రభాతవార్త):* కేంద్రంలోని బిజెపి మతతత్వ పరిపాలన, నియంతృత్వ పరిపాలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో రావుల శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం అనుసరిస్తున్న నియంతృత్వ పాలనను ఖండించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పోడుభూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, ఏకకాలంలో రూ.1లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పిట్టల అర్జున్, దొడ్డ లక్ష్మీనారాయణ, మొరంపూడి శ్రీనివాసరావు, అప్పారావు, శివశంకర్, నానారావు, శ్రీనివాసరావు, పిల్లి నాయుడు, కొప్పుల శ్రీనివాసరావు, కేశవరావు, ధర్మయ్య, జగపతి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల్లో బడిఈడు పిల్లలు లేకుండా చూడాలి

*అశ్వారావుపేట రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త):*



చాంబర్ ఆఫ్ కామర్స్ పరిధిలో దుకాణాల్లో బడిఈడు పిల్లలతో వనిచేయించకుండా చూడాలని అశ్వారావుపేట కాంప్లెక్స్ సిఆర్‌పి ప్రభాకరాచార్యులు పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్‌ను కలుసుకొని సంబంధిత లేఖను అందజేశారు. విద్యాహక్కు చట్టం, బాల కార్మికుల చట్టం ప్రకారం 6 నుండి 19 సంవత్సరాల పిల్లలతో పనిచేయించరాదని అన్నారు. ఒకవేళ ఎవరైన షాపుల్లో పనిచేస్తున్నట్లయితే వారిలో 6 నుండి 14 సంవత్సరాల లోపు వారిని బడిలో చేర్పించుటకు, 15 నుండి 19 సంవత్సరాల లోపు వారిని ఓపెన్ స్కూల్ విధానం ద్వారా 10వ తరగతి, ఇంటర్ మీడియట్‌లో చదివించుటకు సహకరించాలని అన్నారు. బాలకార్మిక నిషేదానికి తమవంతు కృషిచేయాలన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సూపర్వైజర్
### -సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలి

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 23

అంగన్వాడీ కే ంద్రాలలో టీచర్లు సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని అంగన్వాడీ సూపర్వైజర్ రోహిణి అన్నారు. మండల పరిధిలోని పాటిమీదగుంపులో గల అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం సందర్శించి ఆహార పదార్దాలను స్టూక్ల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ప్రతి నెలా 1 నుండి 5వ తేదీవరకు కచ్చితమైన బరువు తీసి పోషణ్ ట్రాకర్ మొబైల్‌లో సమ్మిట్ చేయాలన్నారు. ఎవరైనా న్యూ బెనిఫిషర్ రిజిస్ట్రేషన్ ఉన్నట్లయితే నెల s మొదటి వారంలోనే నమోదు చేసి పోషణ ట్రాకర్‌లో అయితే వారికి ఆధార్ కార్డు ప్రకారం వెరిఫికేషన్‌చేసి హాజరు వేయాలన్నారు. ప్రతి అంగన్వాడీ టీచర్ ఎన్‌హెచ్‌పిఎస్ మొబైల్ యాప్‌ను అంగన్వాడీ కేంద్రంలో ఓపెన్ చేసి టీచర్, ఆయా అటెండెన్స్‌లను సమ్మిట్ చేయాలని కోరారు. అనంతరం



స్టోర్‌రూంలో గల పదార్దాలను పిల్లలకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేసారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఆయా పాల్గొన్నారు




## నర్మదా భాయ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నగదు బహుమతులు

వైరా, జనవరి23,ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాలో నీటిపారుదలశాఖలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాచాపురం గ్రామానికి చెందిన ఆదిరాజు నర్సింహారావు తల్లి ఆదిరాజు నర్మదాభాయ్ జ్ఞాపకార్థం నర్మదా బాయి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం కూడా పదో తరగతి చదువుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరికపాడు విద్యార్థిని, విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తునానని అన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా జనవరి 26 సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు అధ్యక్షతన నగదు ప్రోత్సాహకాలు అందించారు.



తెలుగు మీడియం నందు టి.శిరీషకు రూ.6వేలు, టి.శ్రావణికి రూ.4వేలు, అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం నందు ఉత్తమ ప్రతిభ కబరిచిన బాణాల శృతికి రూ.5వేలు,జి.ప్రశాంత్‌కి రూ.3వేలు, అదేవిధంగా దాచాపురం గ్రామం నుండి పదో తరగతి విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన ఉపేందర్‌రెడ్డికి రూ.5వేలు మొత్తం రూ.23వేలు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గరికపాడు, దాచాపురం గ్రామసర్పంచ్‌లు కోట ఏలీషా, దాచాపురం సర్పంచ్ వేల్పుల జయరాజు, గరికపాడు ఎంపిటిసి మాగంటి సుందరమ్మ, గరికపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల చైర్మన్ తేళ్ళూరి సైదమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కోటా ఏలీషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిరాజు నర్సింహారావు తాను చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకొని పాఠశాలల్లో తనకు పాఠాలు బోధించిన తన గురువులు బాణాల లక్ష్మీనర్సయ్య, సీతారామశాస్త్రి దంపతులను సన్మానించారు.

## మున్సిపల్ పాలక మండలిని అభినందించిన మండల బిఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 23

ఇల్లందు మున్సిపల్ పాలక వర్గం మూడు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా సోమవారం మార్కెట్ యార్డులో జరిగిన పాలకవర్గం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, నాయకులు పాల్గొని మున్సిపల్ పాలకమండలిని అభినందించారు. మున్సిపాలిటి అభివృద్ధికి ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియా నాయక్‌చేస్తున్న కృషి కొనియాడుతూ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బానోతు కుమార్, జాలా సాంబ పాల్గొన్నారు.


## సేవలు అభినందనీయం



వైరా, జనవరి23,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని 7వ వార్డు కౌన్సిలర్ ఫణితి ఉష పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ రెండో రోజు ఉచిత అల్పాహారం కార్యక్రమం బ్రాహ్మణపల్లిలోని మారెమ్మ దేవాలయం దగ్గర పేదలకు అందించారు. ఫణితి సైదులు, ఉష సహకారంతో అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ నిరుపేదలను ఆదుకోవడం అండగా ఉండటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, ఫణితి సైదులు, పోటు మధుసూదన్‌రావు, లగడపాటి బోస్, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుకు అనూహ్య స్పందన



వైరా, జనవరి23,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి తాటిపూడి గ్రామంలో అనూహ్య స్పందన లభించింది. లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు గ్రామ ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో తాటిపూడి గ్రామంలో 122 మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళని పంపిణీ చేస్తామని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలందరూ కంటి పరీక్షలుచేయించుకొని అద్దాలు మందులు తీసుకోవాలని ఆయన అన్నారు.

## వైరాలో శుభస్య శీఘ్రం లాంచింగ్



వైరా, జనవరి23,ప్రభాతవార్త:

వైరాలోని శ్రీఅయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర ఉన్న శబరి గార్డెన్స్‌లో జీ తెలుగు మెగా సీరియల్ శుభస్య శీఘ్రం సీరియల్ టీం స్థానిక వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో మొదటి ఎపిసోడ్ లాంచింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాసవి మహిళా మండలి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నృత్యాలతో అలరింపజేశారు. ఈ సందర్భంగా 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మున్సిపాల్ కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ మాట్లాడుతూ శుభస్య శీఘ్రం సీరియల్ వైరాలో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, సాంప్రదాయాలతో సాగే ఈ సీరియల్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సీరియల్ లాంచింగ్‌కు సహకరించిన మాదినేని సునీత, రంగా వాసవి, రాయల విజయలక్ష్మి, నూకల అన్నపూర్ణ, రాయపూడి రజినిలను ఘనంగా టీం సన్మానించింది. ఈ కార్యక్రమంలో వనమా మణికుమారి, వజినేపల్లి సునీత, మాదినేని నాగరాణి, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

వైరా, జనవరి23,ప్రభాతవార్త:



వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. స్వాతంత్ర్యం ఒక ఇచ్చే బిక్ష కాదు అదియుద్ధం చేసి సంపాదించుకోవాల్సిన హక్కు అని వెలుగెత్తి చాటిన నాయకుడు చంద్రబోస్ అని జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధుఅనానని అన్నారు. నేతాజి భారతీయుల సైన్యం ఆజాద్ హిందు పావుజ్ ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి లక్షలాది మందిని తయారు చేసి శిక్షణిచ్చి భారత ప్రభుత్వాన్ని అండమాన్‌లో ఏరానపటు చేసిన ఘనత నేతాజిదే అన్నారు. సుభాష్ చంద్రబోస్ యువత ఆదరర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, కొల్లా రాంబాబు, తెల్లాకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బంధును వెంటనే అమలుచేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 23

గిరిజనులందరికీ గిరిజన బంధును ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బొక్కలతండాలో గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరైన వీరభద్రం మాట్లాడుతూ ఇళ్లులేని నిరుపేదలు ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్నాయని ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరిచేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఐటిడిఎను ఏర్పాటుచేయాలని కోరారు. గిరిజన సంఘం జిలా ్ల రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి, మార్చిలలో జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్, బానోతు శ్రీనునాయక్, మాలోతు బాలు, బానోతు అశోక్, పాప్యా, రూప్లా, శ్రీను, వినోద్, ఆనంద్, మహేష్, రాంబాబు, వాంకుడోతు వినోద్ పాల్గొన్నారు.

## షర్మిలను కలసి మండల అధ్యక్షులు

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 23



టిఎస్ వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలను సోమ వారం హైదరా బాద్‌లోని లోటస్ పాండులో మండల వైఎస్సార్ టిపి అధ్యక్షులు తాళ్లూరి రాంబాబు మర్యాద పూర్వకంగా కలిసారు. శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంతో పాటు మండలంలో పార్టీ మనుగడపై వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం నాడు స్థాపించిన నేడు ఆయన ఆశయాలు నెరవేర్చటం కోసం వైఎస్సార్ టిపి కార్యకర్తలు పనిచేయాలని అధ ్యక్షురాలు సూచించినట్లు చెప్పారు. కార్యకర్తలను తాను కంటికి

# కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పెనుబల్లి, జనవరి 23, (ప్రభాతవార్త)

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 18 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 6,46,500/-లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 85 మంది పేదింటి ఆడబిడ్డల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం పెళ్ళి కానుకగా అందజేసిన కళ్యాణలక్ష్మి చెక్కులను, వాటితో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన సొంత ఖర్చులతో పెళ్ళి కుమార్తెకు బహుమతిగా చీరను సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లబ్దిదారులకు అందజేశారు. ఈ



సందర్భంగా సండ్ర మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం, వారి ఆరోగ్యం కోసం, పేదింటి ఆడపడచుల పెళ్ళి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆసరగా నిలుస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ది సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మనమంతా మరోసారి ఆదరించి మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, తహశీల్దార్ ఎం. రమాదేవి, ఎంపిడిఓ మహాలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, నాయకులు లక్కినేని వినీల్‌బాబు, కనగాల సురేష్, ముక్కెర భూపాల్‌రెడ్డి, చింతనిప్పు సత్యం, పసుమర్తి వెంకటేశ్వరరావు, సీహెచ్. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభకు స్పందన కరువు

## మూగజీవాలపై చర్యలు తీసుకోలేం..

తల్లాడ, జనవరి 23, (ప్రభాతవార్త)

ప్రతి మూడు నెలలకోసారి జరిగే తల్లాడ మేజర్ పంచాయితీ గ్రామసభకు పాలకవర్గంతో పాటు ప్రజల నుండి కూడా స్పందన కరువవు తోంది. గ్రామసభ ఉంటుందని మాత్రం విస్తృత ప్రచారం చేసినా ప్రజల నుండి మాత్రం స్పందన కనిపించడం లేదు. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో చేపట్టే పనులను ఆమోదించే సమయం లో మాత్రం వంద శాతం సభ్యులు హాజరవుతుండగా సోమవారం జరిగిన సమావేశానికి సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు



అనంతరాములు, ఎంపిటిసిలు దగ్గుల రఘుపతిరెడ్డి, చల్లా తిరుమలాదేవితో పాటు సంబంధిత అధికారులు తప్పా ప్రజలు పట్టుమని పది మంది కూడా హాజరు కాకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా పాల్గొన్న వారు తల్లాడలో కోతులు, పందుల బెడద ఉందని సభ దృష్టికి తీసుకురాగా ఈఓ వై. సువర్ణ ఉమా జోక్యం చేసుకొని మూగ జీవాలపై చర్యలు తీసుకునే అధికారం పాలవకర్గానికి లేదని కోతుల విషయంలో అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని హామి ఇచ్చారు. అలాగే ఎన్నో ఏళ్ళ నుండి అపరిష్కృతంగా ఉన్న ఎన్టీఆర్‌నగర్, బస్టాండ్ వద్ద నీరు ఆగకుండా ఉండేందుకు పైప్‌లు వేయడం జరిగిందని, పల్లె ప్రకృతి వనంలో బోరు నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని వెల్లడించారు. అలాగే ఉపాధి హామి పథకంలో భాగంగా పది సీసీ రోడ్లు మంజూరు అయ్యాయని వాటిని చదివి వినిపించారు. సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది.

# సత్తుపల్లికి కీర్తిని నిలిపిన టాలెంట్ స్కూల్

## ఉపాధ్యాయులను,విద్యార్థులు అభినందించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి,జనవరి 23, (ప్రభాతవార్త):

రాష్ట్రంలోనే సత్తుపల్లి కీర్తిని నిలబెట్టారని పట్టణంలోని టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులను, మరియు విద్యార్థులు శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య అభినందించారు. అక్షర నిర్మాన్ స్వచ్చంధ సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులో శుక్రవారం రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయిలో జీకే మహా మేథా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు దండమూడి లక్ష్మీదుర్గ స్టేట్ టాపర్‌గా నిలిచి రూ. 10 వేల నగదుతోపాటు షీల్డ్,, ప్రసంశా పత్రాన్ని బహుమతిగా అందుకుంది. అలాగే చక్రవు



సహస్ర రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సైకిల్‌తో పాటు షీల్డ్, ప్రసంశా పత్రాన్ని అందుకుంది. వీరితో పాటు జలదాని తన్మయ్ శ్రీజా, షేక్. పర్వీన్, ముదిగుండ్ల, గీతాంజలిలకు కన్సోలేషన్ బహుమతులు, షీల్డ్‌లు, ప్రసంశా పత్రాలను అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం టాలెంట్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలలో రాష్ట్ర స్థాయిలోనే సత్తుపల్లికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల మేథస్సును ఉన్నతంగా తీర్చి దిద్దుతూ పోటీ పరీక్షలలో సైతం ముందుండే విధంగా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, జెడ్పటీసీ కూసంపూడి రామారావు, పట్టణ కార్యదర్శి మల్లూరు అంకం రాజు, టీసీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, పాఠశాల కరస్పాండెంట్ పులి అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాత మధు కుటుంబాన్ని పరామర్శించిన జట్పీటీసీ, ఎంపిపి

కల్లూరు, జనవరి 23, (ప్రభాతవార్త)

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ సోదరుని కుమారుడు నిఖిల్ చౌదరి కుటుంబాన్ని సోమవారం కల్లూరు జట్పీటీసీ కట్టా



అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, పూసులూరు శ్రీనివాసరావు తదితరులు పిండిప్రోలు గ్రామానికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా నిఖిల్ చౌదరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఉద్యోగవకాశాలు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం

వైరా, జనవరి23,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఫలమయ్యారని జనసేన పార్టీ రాష్ట్రనాయకులు సంపత్‌నాయక్ విమర్శించారు. జనసేన పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ కోఆర్డినేటర్ సంపత్‌నాయక్ పాల్గొని ముందుకు గా తనికెళ్ల గ్రామం నుండి వైరా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సంపత్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంల సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కెసిఆర్ విఫలమయ్యారని అన్నారు.




## 8 కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



పెనుబల్లి, జనవరి 23, (ప్రభాతవార్త)

అంధత్వ నివారణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగపరచుకోవాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కోరారు. కంటి వెలుగు లో భాగంగా సోమవారం మండల పరిధిలోని రామచంద్రరావు బంజర గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సండ్ర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహాలక్ష్మితో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## 84 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ



తల్లాడ, జనవరి 23, (ప్రభాతవార్త)

తల్లాడ మండలంలో బిల్లుపాడు, పినపాక గ్రామాల్లో సోమవారం జరిగిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 327 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 84 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కంటి వెలుగులో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రజల నుండి స్పందన వస్తుందని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రత్న మనోహార్, కంటి వెలుగు వైద్యులు డాక్టర్ రితూజా, డాక్టర్ ప్రియదర్శిని, సీహెచ్ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే రైతు ర్యాలీను జయప్రదం చేయండి



తల్లాడ, జనవరి 23, (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం రైతు ఉద్యమానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలుచేయాలని కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశంలో, జిల్లా కేంద్రాల్లో ఈ నెల 26న జరిగే రైతు ర్యాలీను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కుర్నవల్లి మండల రైతు సంఘ కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన తల్లాడ, కల్లూరు మండలాల రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో అన్నం పెట్టే రైతన్న అప్పుల ఊబిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 26న ఖమ్మంలో జరిగే రైతులు ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, తాతా భాస్కరరావు, నాయకులు శీలం ఫకీరమ్మ, శీలం సత్యనారాయణరెడ్డి, ముదిగొండ అంజయ్య, అయినాల రామలింగేశ్వరరావు, తన్నీరు కృష్ణార్జునరావు, మాదాల వెంకటేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, గండమాల ఆనందరావు, కళ్యాణపు కృష్ణయ్య, కొమ్మినేని ఆదినారాయణ, కట్ట దర్గయ్య, దూల జనార్దన్, పేరసాని వెంకటయ్య పాల్గొన్నారు.

## ఘనంగా గోపూజ, కుంకుమార్చనలు

*నేలకొండపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీవాసవిమాత అమ్మవారి ఆత్మారణ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు డిస్ట్రిక్ వి106ఏ రీజియన్ ఫైవ్ రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్ నేతృత్వంలో వాసవిక్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు, వాసవి క్లబ్ 2020, స్థానిక వాసవి కపుల్స్ క్లబ్, వాసవి క్లబ్ శ్రీకన్యకాపరమేశ్వరీ రాజేశ్వరపురం సంయుక్త ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు గోపూజ, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ, నేలకొండపల్లి కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, కొరట్లగూడెం, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్‌లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, మండల మహిళా కాంగ్రేస్ ప్రధాన



కార్యదర్శి తెల్లాకుల జయశ్రీ, వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ కొత్తా రాణి, రీజియన్ కోఆర్డినేటర్ తెల్లాకుల అశోక్, జోన్ చైర్మన్‌లు కొత్తా కరుణ, గెల్లా కృష్ణారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు దోసపాటి ఉషారాణి, కొత్తా సోమశేఖర్, తెల్లాకుల వెంకటేశ్వరరావు, కందుకూరి సోమశేఖర్‌గుప్తా, కార్యదర్శులు, కోశాధికారులు పసుమర్తి శ్రీనివాస్, చారుగుండ్ల స్వాతి, వంగవేటి సావిత్రి, ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తా జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత కీర్తి కిరీటం సుభాస్ చంద్రబోస్

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త*

స్వేచ్ఛ ఎవ్వరి నుండి ఇవ్వబడదు. మనమే తీసుకోవాలంటూ భారత సైన్యానికి జీవ పోసిన భారత కీర్తి కిరీటం సుభాషన చంద్రబోస్ అని ఎంపీపీ బోడా మంగీలాల్ సోమవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను ప్రధానాచార్యులు ఎస్ శ్రీనివాస్‌రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజరైన ఎంపీపీ మంగీలాల్ మాట్లాడుతూ... మీరు రక్తాన్ని ఇవ్వండి.. మీకు స్వాతంత్ర్యాన్నిస్తానని భారతీయుల్లో సమరోత్సాహాన్ని నింపి ఆజాద్ హిందూ ఫౌజ్‌ను



స్థాపించి చరిత్రలో నిలిచిపోయిన యోధుడు బోస్ అని తెలిపారు. నేతాజి నాయకత్వ లక్షణాలు యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత ఆయన కబడ్డీ పోటీలను ప్రారంభించి ఫైనల్ మ్యాచ్‌ను



తిలకించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమి రేటపి విజయానికి నాంది అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు హాలవత్ జ్యోతి, శ్రీను, ఇస్లావత్ భద్ర, ఎన్ఎస్ఎస్ పీవో బి రామయ్య, శ్రీనివాసరావు, నారాయణరావు, చబద్రమౌళి, నరేష్, లలిత, కీర్తి, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే మార్పు సాధ్యం

*తిరుమలాయపాలెం, జనవరి 23, ప్రభాతవార్త :*

రాజ్యాధికారం సాధించినప్పుడే దళిత బహుజనులకు అసలైన స్వాతంత్ర్యం సమాజంలో మార్పు వస్తుందని దళిత శక్తి ప్రోగ్రామం వ్యవస్థాపక అధ్యక్షుడు విశారధన్ మహారాజ్ సోమవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలులో డీఎస్పీ స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇప్పుడున్న పార్టీలన్నీ సొంత ప్రయోజనాల కోసమేనని ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని విమర్శించారు. దమ్మాయిగూడెం, మేడిపల్లి వీదుగా పాదయాత్ర నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మండల ఇన్‌చార్జీ కొండ నాగరాజు, కత్తుల ప్రశాంత్, నెలమర్రి సురేష్, పూలపొంగు నాని,



బచ్చలకూరి వీరభద్రం, కొమ్ము నితీష్, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

*సత్తుపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:*

గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చి నెలలో గౌవర వేతనం అధనంగా రూ.3000 వేలు ప్రకటించి సంవత్సరం గడుస్తుందని వారికి పెంచిన వేతనాలు ఇవ్వాలని, అలాగే కనీస వేతనం రూ. 21 వేలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,అన్ని రకాల సరుకులైన కోడిగుడ్లు, వంట గ్యాస్‌లను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అసెంబ్లీలో ప్రస్తావించి కార్మికుల పక్షాన తన గళాన్ని వినిపించాలని కోరారు. ఎమ్మెల్యే సండ్ర స్పందిస్తూ కార్మికుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి తద్వారా వారి



సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే సండ్ర హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ సభ్యులు రవీంధ్ర, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యవతి, వెంకటేశ్వరరావు, పిల్లి, బుచ్చాలు, లోక వెంకటేశ్వరరావు, కర్రి రాజమ్మ, కుమారి, సూరమ్మ, లక్ష్మి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*ముదిగొండ,జనవరి 23, ప్రభాతవార్త :*

మండలంలోని వల్లభి జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 1975-76వ సంవత్సరంలో 10వ తరగతి చదివినటువంటి 40మంది విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి అప్పట్లో వారికి పాఠాలు చెప్పినటువంటి గురువులైన పోట్ల సోమయ్య, పీవీ రామారావు, రంగారావు, లీలా కుమారి, కెవెన్ చౌదరి, వీరస్వామిలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి పాల్గొన్నారు. ఈ సభ ఏర్పాటుకు సర్పంచ్ పూర్తి సహాయ సహకారాలు అందించారని పూర్వ విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ప్యూరిపై వాటర్ పిల్టర్ పాఠశాలకి బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్తి విద్యార్థులు పోట్ల వెంకటప్రసాద్, పాముల ప్రసాదు, నెల్లూరు ప్రసాద్, కొండలరావు, శీలం జానకి రాముడు, కంకర్ల వెంకటేశ్వర్లు, బిచ్చల ధనమూర్తి, కృష్ణయ్య, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




## రూ.40వేలు ఆర్థిక సహాయం అందచేసిన చిన్ననాటి స్నేహితులు



*నేలకొండపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*

ఇటీవల నేలకొండపల్లి గ్రామంకు చెందిన పెద్దపల్లి రామకృష్ణ (45) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు పెద్దపల్లి రామకృష్ణ దశదిన కార్యక్రమం రోజైన సోమవారం రామకృష్ణ చిన్ననాటి స్నేహితులైన పూర్వ విద్యార్దులు దాదాపు రూ.40వేలు నగదును ఆర్థిక సహాయంగా మృతుడు రామకృష్ణకుటుంబ సభ్యులకు అందచేసారు. మృతుడు రామకృష్ణ చిత్రపటం వద్ద చిన్ననాటి స్నేహితులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు రామకృష్ణ చిన్ననాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మృతుడు పెద్దపల్లి రామకృష్ణ చిన్ననాటి పూర్వ విద్యార్దులు ఎస్.కళ్యాణ్, టి.రవి, జి.వెంకటనారాయణ, డి.మురళీ, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, గంధం రామచందరరావు, వై.గోపికృష్ణ, కొంగ లింగయ్య, డి.విశ్వనాధం, లక్కం ఉమ, చెరుకు వెంకటేశ్వర్లు, చవళం శ్రీనివాసరావు, వాసం రాజేంద్రప్రసాదు, గంటల ప్రసాదు, రేపూరి శ్రావణ్‌కుమార్, మేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ 2023 ఆవిష్కరణ



*నేలకొండపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*

వరంగల్ లోని నక్కలగుట్టలో గల విద్యుత్ భవన నందు తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టిపిఇఎ) డైరీ 2023ను సోమవారం సంస్థ సిఎండి అన్నమనేని గోపాలరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిపిఇఎ, టిఎస్ఎన్‌పిడిసిఎల్ జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ డైరక్ట్ రిక్రూట్‌మెంట్ అయినసబ్‌ఇంజనీర్స్, రివైజ్డ్ సీనియార్టీ లిస్ట్ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని ఆయన సిఎండికి విజ్ఞప్తి చేసారు. దీనికి సిఎండి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిఇఎ, టిఎస్ఎన్‌పిడిసిఎల్ అధ్యక్షుడు ఆర్.పాండు, అడిషనల్ జనరల్ సెక్రటరీ బి.సుధాకర్, వైస్ ప్రసిడెంట్ బివి రమణ, అసోసియేట్ ప్రసిడెంట్ టి.శంకరయ్య, వివిద జిల్లాల నాయకులు గంధం సునీల్ కమార్, రమేష్, రాము, బాలాజీ, వెంకటేష్ , రామ్‌నితిన్‌రెడ్డి, కుమారస్వామి, రాములు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ టిపి ఆర్ధిక సహాయం

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*



చంద్రతండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బోడ భద్రమ్మ మృతి చెందగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిలరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం నిమిత్తం పాలేరు నియోజకవర్గ వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి ద్వారా వారి కుటుంబానికి రూ. 25వేలు ఆర్థిక సాయంగా బోడ భద్రమ్మ కుమారుడికి అందించి భద్రమ్మచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకొని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయి

కొత్తగూడెం క్రైం, జనవరి 23 - (ప్రభాతవార్త):



పదోన్నతులు మనపై మరింతగా బాధ్యతలను పెంచుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఏఎస్సై నుంచి ఎస్సైలుగా పదోన్నతి పొందిన ఏడుగురు ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టిన వారు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. 1984 బ్యాచ్‌కు చెందిన వీరు ఇటీవల ఎస్సైలుగా పదోన్నతి శిక్షణను పూర్తి చేసుకున్నారు. పదోన్నతిపై జిల్లాలో రిపోర్టు చేసిన వీరికి జిల్లాలో పోస్టింగ్‌లు కల్పించడం జరిగింది. పోలీస్‌శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్సై వరకు పదోన్నతులు పొంది అత్యంత అనుభవాన్ని సాధించడం గొప్ప విషయం అని అన్నారు. నూతనంగా భర్తీ అయిన పోలీసు అధికారులు, సిబ్బందికి విధి నిర్వహణలో వారి అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణ, విధేయత గురించి నేర్పించాలని సూచించారు.

## సున్నంబట్టికి నష్టపరిహారం చెల్లించాలి

### -సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి ముప్పు

### -కలెక్టర్ వద్దసున్నంబట్టి గ్రామస్తుల మొర

దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై కడుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు వల్ల గోదావరి ఒడ్డున ఉన్న సున్నంబట్టి గ్రామం పూర్తిగా ముంపు ఏర్పడుతుందని అధిక వర్షాలు,వరదలు వస్తే ప్రాజెక్టు వల్ల గ్రామం మొత్తం ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్నందున గ్రామస్తులందరికి నష్టపరిహారం చెల్లించి ఎత్తైన ప్రదేశంలో ఇంటి స్థలాలు కేటాయించాలని సున్నంబట్టి గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు తమగోడును విన్నవించుకున్నారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదల్లో తీవ్రంగా నష్టపోయి ఉన్న గ్రామస్తులకు సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే పూర్తిగా నిరాశ్రయులవుతారని ఇంటికి రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఎత్తైన ప్రదేశంలో ఇంటి స్థలం కేటాయించాలని వారు కలెక్టర్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ స్థానిక తహసిల్దార్‌కు ఫోన్‌ద్వారామాట్లాడి సంబంధిత విషయమై పూర్తి నివేదిక పంపించాల్సిందిగా తహసిల్దార్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. స్థానిక సర్పంచ్ జుంజురిలక్ష్మణ్, వెంబరి అర్జున్, చెల్లా వెంకటేశ్వరరావు, జుంజురి జైసింహా, కే.రాజు, గోపమ్మ, పోచమ్మ, రమణమ్మ, నర్సమ్మ, సమ్మక్క, మంగవేణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు పరిష్కార మార్గం ప్రజావాణి

### నూతన కలెక్టరేట్‌లో తొలి ప్రజావాణికి అతిధిగా హాజరైన మంత్రి పువ్వాడ

### జిల్లా కలెక్టరేట్‌కు దేశంలోనే అరుదైన గౌరవం

### మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, జనవరి 23, (ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా సామాన్యులు అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పేర్కొన్నారు. ఖమ్మం నూతన ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ (ఐడీవోసి) హాల్ నందు జరిగిన తొలి ప్రజావాణిలో ముఖ్య అతిధిగా మంత్రి పువ్వాడ హాజరైయ్యారు. దేశంలో ఎవ్వరికి దక్కని అరుదైన గౌరవం మన ఖమ్మం జిల్లాకు దక్కడం చాలా గర్వంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి నలుగురు ముఖ్యమంత్రులు ఒక మాజీ ముఖ్యమంత్రి చేత మన కలెక్టరేట్ ప్రారంభించుకుని కలెక్టర్ విపి గౌతమ్‌ని తన సీట్‌లో కూర్చోబెట్టిన అరుదైన, అద్భుతమైన గౌరవం. ఇప్పటి వరకు దేశంలోనే ఎక్కడ జరగలేదని ఇక జరగబోదని స్పష్టం చేశారు. ఆయా శాఖల అధికారులు ఫిర్యాదు దారులను తమ బిడ్డల వలె వారికి అందాల్సిన న్యాయం చేయాలని మన తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, ప్రభుత్వ పథకాలు, ఇతర పనులు చేయాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి ఏలా తీసుకువెళ్ళాలో తెలియక సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతుండేవారని, తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ఎప్పుడైతే కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి వారి సమస్యల్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అదికారులు ఒకే వేదిక ద్వారా సామాన్యుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ విధి విధానాల అమలు, ప్రజలకు సరైన పాలన, క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు, అందని వారికి ప్రజావాణి ద్వారా అందించడం జరిగిందన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండటం వల్ల ప్రజల సమస్య ఒక్క దగ్గరే పరిష్కారం అవుతాయని, మరెక్కడికి వెళ్ళాల్సిన పని లేదని, ప్రజల సౌకర్యార్థం ఖమ్మం నగరం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు గ్రీన్ సిటీ బస్సులను నడుపుతామని పేర్కొన్నారు. అనంతరం నూతన కలెక్టరేట్‌లోకి మారి విధులు ప్రారంభించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కి అన్ని శాఖల అదికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి విద్యార్థి అత్యున్నత స్థాయికి ఎదగాలి

### -తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

### -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23:





ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదువుకుని భవిష్యత్తులో అత్యున్న స్థాయికి ఎదగాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని శ్రీసత్యభాస్కర అండ్ మాంటిస్సోరి స్కూల్ నందు నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని అత్యుత్తమ విద్యార్థులను తయారు చేస్తున్న విద్యాసంస్థల సేవలు అభినందనీయ మన్నారు. విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. ప్రతి ఒక్కరు ఇష్టపడి చది ఒక లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. తొలుత క్రీడా పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, డైరెక్టర్ ముల్లంగి శివారెడ్డి, హెచ్‌ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం, జనవరి 23 - (ప్రభాతవార్త):



గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులకు కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించారు. సోమవారం ఐడీవోసి కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు, ధరణి ధరఖాస్తులు పరిష్కారంపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రగతి మైదానాన్ని పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని కొత్తగూడెం ఆర్డీవోకు సూచించారు. పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈవోకు సూచించారు. ధరణి ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలను ఆదేశించారు. సర్వారం గ్రామ పంచాయతీ గోపతండాకు చెందిన రమేష్, మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ మద్దులగూడెంకు చెందిన కలబోయిన లక్ష్మీనారాయణ, జూలూరుపాడు మండలం భోజ్యాతండా పంచాయతీ వెనుకతండాకు చెందిన భూక్యా మంగమ్మ, అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి పంచాయతీ, పాపిడిగూడెం గ్రామ ప్రజలు విజ్ఞప్తులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేసిన రాకేష్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాచలం పర్యటన సందర్భంగా విచ్చేసిన ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ కేంద్ర సహాయ మంత్రి మాన్యశ్రీ బిఎల్.వర్మని బిజెపి అధికార ప్రతినిధి ఏనుగు రాకేష్‌రెడ్డిని కలిసి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి కార్మికుల పూర్తి జీతంపై పీఎఫ్ కటింగు, పెన్షన్ పెంపు, 4వ నవంబర్ 2022న సుప్రీంకోర్టు తీర్పు అమలు తదితర సమస్యలపై కార్మికుల తరపున బిఎంఎస్ యూనియ్ వినతిపత్రం ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో బిఎంఎస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జం అశోక్‌రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, యూనియన్ ప్రతినిధులు జి.నరేష్‌కుమార్, ఏ.శ్యాంకుమార్, యు.భాగ్యరాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.